www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 23- 1 - 2025 | సంపుటి : 21 | సంచిక : 126 | పేజీలు : 12 + 12 | వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గ్రూప్1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల

### మే 3 నుంచి 9వ తేదీ వరకు పరీక్షలు

Group 1 Mains Exam




**అమరావతి, (నినాదం):** ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించ నుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది.

Telugu States High Courts

తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు

## జడ్జిలు నియామకం



**న్యూఢిల్లీ, నినాదం):** తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది.

2

## ఆకాశంలో అద్భుతం

### ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు

ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోల దృశ్యం ఆవిష్కృతమైంది. సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చిన శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరికరాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు.

- న్యూఢిల్లీ, (నినాదం)




ఈ ఖగోళ దృశ్యం మంగళవారం రాత్రి ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయం అయిన 45 నిమిషాల తర్వాత ఈ అద్భుతం కనిపించింది. ఈ కలయిక దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. కొన్ని వారాల పాటు ఈ అరుదైన గ్రహాల అమరిక కనిపించనుంది. రోజూ చీకటి పడిన తర్వాత నైరుతి దిక్కున శుక్రుడు, శని గ్రహాలను రెండు గంటల పాటు చూడొచ్చని, బృహస్పతి ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది, తూర్పున అంగారక గ్రహం కనిపిస్తుందని నాసా తెలిపింది. భారత్‌లో ప్రతి నగరం నుంచి ఈ గ్రహాల కవాతును చూసే అవకాశం ఉంటుంది. ఇలాంటి దృశ్యం ఫిబ్రవరి 28వ తేదీన మరోసారి సాక్షాత్కారం కానుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆకాశంలో ఆరు నుంచి ఏడు గ్రహాలు ఒకే వరుసలో రావడం చాలా అరుదుగా జరిగే సంఘటన.

## కర్నాటకలో రోడ్డు ప్రమాదం

### ఐదుగురు కబళించిన మృత్యువు

- మృతుల్లో నలుగురు వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కర్ణాటక సీఎం



**అమరావతి, (నినాదం):** కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలుజిల్లా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వేద పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు డ్రైవర్ కూడా మృత్యువు వారిన పడ్డాడు. వీరు ప్రయాణిస్తున్న కారు కర్ణాటకలోని రాయచూరు జిల్లా సింధనూరు సమీపంలో టైరు పేలి పల్టీలు కొట్టింది. దీంతో సుజయింద్ర, అభిలాష, హైవదన, డ్రైవర్ శివ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కర్నాటక లోని కొప్పళ జిల్లా ఆనేగొంది శ్రీ రఘనందనతీర్థ ఆరాధనోత్సవాలు ఈ రోజు ఉదయం 10 గంటలకు ఆరాధన ఉండడంతో రాత్రి మంత్రాలయం నుంచి తుఫాన్ వాహనం లో డ్రైవర్ తో 11 మంది బయలుదేరారు. కర్ణాటక లోని రాయచూరు జిల్లా సింధనూరు సమీపంలో తుఫాన్ వాహనం టైరు పేలి రొడ్డు పై పల్టీలు కొట్టడంతో ఈ ఘటన జరిగింది. మృతులంతా మంత్రాలయం కు చెందిన వారిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. కాగా కర్ణాటకలోనే మరో ఘోర ప్రమాదం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లా యల్లాపూర్ తాలుకాలోని గుల్లాపుర ఘట్ట జాతీయ రహదారిపై కూరగాయల లోడుతో వెళుతోన్న లారీ బోల్తా పడింది. దీంతో 10 మంది అక్కడికక్కడే మృతి చెందారు. సావనూర్ నుంచి యల్లాపూర్ వెళుతుండగా ట్రక్కు 50 మీటర్ల లోయలో పడిపోవడంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో గాయపడిన 10 మందిని సమీపంలోని హుబ్బళ్లి కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

### కర్ణాటక రోడ్డు ప్రమాదం

#### సీఎం బాబు, మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

- బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు
- బాధితులను కూటమి తరుపున ఆదుకుంటామని హామీ

➤ 2లో..



## పోక్సో కేసులో నటుడు పరారీ

- కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు
- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

**కేరళ, (నినాదం):** పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచంద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి,పోక్సోచట్టం లోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈకేసులో అరెస్టు చేయ కుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈక్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వైజాగ్, తిరుపతిలో డాటా సెంటర్లు

### కమర్షియల్ సెంటర్ల ఏర్పాటుకు అనుకూలం

పారిశ్రామిక క్లస్టర్లలో మౌలిక సదుపాయాలకు కృషి

టెమాసెక్ హోల్డింగ్స్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో లోకేశ్ చర్చలు



- దావోస్, (నినాదం)

దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ వరుసగా వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు.. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు.. పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరిస్తూ.. పెట్టుబడులతో రండి అని ఆహ్వానిస్తున్నారు.. తాజాగా, టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్టాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో సమావేశం అయ్యారు. శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు..

విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు, పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ, తిరుపతిలో సెమాటెక్ టెలిమీడియా ద్వారా డేటా సెంటర్లు, డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో ఆర్ఇఐటి మోడల్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయమన్నారు.. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు.. అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్ తో కలసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టమని మంత్రి లోకేష్ ఆహ్వానించారు.. విశాఖ, తిరుపతిలో సెమా టెక్ టెలిమీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించమని కోరారు.. ఏపీలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయని.. పవర్ ట్రాన్స్ మిషన్ ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని కోరారు.. ఇక, రాబోయే మూడేళ్లలో భారత నాన్షియయల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల

➤ 2వ పేజిలో..

### హెచ్‌వీడీసీ తరహా అధునాతన సాంకేతికత

వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ల ఏర్పాటుకు సహకరించండి

హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో లోకేశ్ భేటీ

2లో





## ఏపీ మాజీ మంత్రిపై కేసు నమోదు

**అమరావతి, (నినాదం):** ఏపీ పోలీసులను దూషించిన కేసులో వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నెల్లూరు జిల్లా కావలి టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నె లో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఇరువర్గాల వారూ గాయపడడంతో వారిని కావలి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

➤ 2వ పేజిలో..

## 76కి పెరిగిన స్కీ రిసార్ట్ మృతుల సంఖ్య..

### కొనసాగుతున్న సహాయక చర్యలు




Fire Accidents

**టర్కీ, (నినాదం):** వాయువ్య టర్కీ లోని ప్రముఖ స్కీ రిసార్ట్‌లోని హోటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారి సంఖ్య 76కి పెరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గాయపడిన దాదాపు 51 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్ట్‌లోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హోటల్ రెస్టారెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హోటల్‌లో ఉన్నారు.

## రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు

### విడుదల చేయాలని హుడ్కో నిర్ణయం



- హుడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయం : మంత్రి నారాయణ
- మరోవైపు దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబు, కేబినెట్ సహచరులు

➤ 2వ పేజిలో..



## కేరళలో భారీగా స్పిరిట్ స్వాధీనం

### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తిరువనంతపురం, (నినాదం):** కేరళ మలప్పురంలోని కోలప్పురంలో భారీగా స్పిరిట్ పట్టుకున్నారు. 20,000 లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పాలక్కాడ్ జిల్లా పోలీసు చీఫ్ డ్యాన్స్ స్క్వాడ్, తిరురంగడి పోలీసులు సంయుక్తంగా స్పిరిట్‌ను అరెస్టు చేసినట్లు సమాచారం. కర్ణాటక నుండి ఎర్నాకుళం వరకు స్పిరిట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పాలక్కాడ్ నుండి ఒక పోలీసు బృందం లారీని వెంబడించి, స్పిరిట్‌ను కోలప్పురం వద్ద స్వాధీనం చేసుకున్నారు. స్పిరిట్‌ను డబ్బాల్లో తరలిస్తున్నారు. స్పిరిట్ పై చెత్త సంచులు, టార్పాలిన్‌తో కప్పబడి ఉంది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులోని మీనాక్షిపురంకు చెందిన మోయితీన్, పొల్లాచ్చికి చెందిన అన్వళకన్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

### జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

## ట్రంప్ నిర్ణయంపై పలు రాష్ట్రాలు వ్యతిరేకం

### ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రాష్ట్రాలు


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఇందులో పౌరసత్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు.

- ఢిల్లీ, (నినాదం)



## తల్లి, కూతురుపై దాడి

### జ్యుయలరీషాపు యజమానిసభీపై కేసు నమోదు



**బోపాల్, నినాదం):** ఒక మహిళ ఆమె కుమార్తె పట్ల కొందరు వ్యక్తులు దారుణంగా ప్రవర్తించారు. కింద పడేసి, స్తంభానికి కట్టేసి వారిని కొట్టారు. ఈ విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని ఆ మహిళలను కాపాడారు. వారిని కొట్టిన వారిలో కొందరిని అరెస్ట్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్

➤ 2వ పేజిలో..

## యూజీసీ షాకింగ్ నిర్ణయం

### ప్రజ్ఞాన్ యూనివర్సిటీని తొలగిస్తున్నట్లు ప్రకటన



**ఝార్ఖండ్, (నినాదం):** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. జార్ఖండ్‌లోని ప్రజ్ఞాన్ యూనివర్సిటీని యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. యూజీసీ యాక్ట్ 1956 సెక్షన్ 2(0) ప్రకారం ఈ మేరకు ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ పేరును తొలగించినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది.

➤ 2వ పేజిలో..

'శీష్ మహల్' ఆప్ మోసాలకు

## నిలువుటద్దం: మోదీ



**న్యూఢిల్లీ, నినాదం):** ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ఆప్ ఆద్మీ పార్టీ రోజుకో హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ తన కోసం కోట్లు వెచ్చించి 'శీష్ మహల్' నిర్మించుకుకున్నారని, ఆప్ మోసాలు, నయవంచనకు ఇదే నిదర్శనమని చెప్పారు. బుధవారం బీజేపీ కార్యకర్తలతో 'ఆన్‌లైన్' ముఖాముఖీలో మోదీ మాట్లాడారు.

# వైజాగ్, తిరుపతిలో డాటా సెంటర్లు

పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నామన్నారు టెమాసిక్ హోల్డింగ్ హెడ్ లాంబా.. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నాం అన్నారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు..పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్లు రవి లాంబా వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా కాంగ్రెస్ సెంటర్‌లో భేటీకి మంత్రి లోకేశ్ కాలినడకన వెళ్లారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నవీన




ఆవిష్కరణలు జరగాలని మంత్రి లోకేశ్ అన్నారు. దావోస్‌లో విద్యారంగ గవర్నర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఏఐ శిక్షణకు మద్దతు, శిక్షణ పొందిన వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 3 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో రూ. 255 కోట్లు కేటాయించాం. పోటీతత్వాన్ని పెంచేందుకు స్టెమ్ , ఏఐ విద్యపై దృష్టి సారించాం. 2047 నాటికి 95 శాతం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృత ఉపాధి కల్పన, సౌకర్యవంతమైన వర్క్‌ఫోర్స్ మోడల్‌తో నిరంతర అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని గ్లోబల్ టాలెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం' అని లోకేశ్ వివరించారు.

## తల్లి, కూతురుపై దాడి

అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దాబ్రాకు చెందిన జ్యువెలరీ వ్యాపారి విజయ్ అగ్రవాల్ భార్య, కుకి అగర్వాల్ బుధవారం గుడికి వెళ్లింది. అయితే ఆలయం సమీపంలో నివసించే లీలా శర్మ, తన ఇద్దరు కుమార్తెలు గౌరి, నేహాతో కలిసి కుకి అగర్వాల్‌పై రాళ్లు రువ్వారు. గాయపడిన ఆమె దీని గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.కాగా, ఈ విషయం తెలిసి విజయ్ అగర్వాల్ జ్యువెలరీ షాపులోని సిబ్బంది వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. యజమాని భార్యపై రాళ్లు విసిరిన లీలాను కింద పడేసి తన్నారు. ఆమె కుమార్తెను స్తంభానికి కట్టేసి కొట్టారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. తల్లి, కుమార్తెను కాపాడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇరు వర్గాల ఫిర్యాదులపై కేసులు నమోదు చేశారు. మహిళలపై దాడికి సంబంధించి జ్యువెలరీ షాపు యజమాని విజయ్ అగర్వాల్, ఆయన భార్య, 15 మంది సిబ్బందిపై కేసు నమోదు చేశారు. నలుగురు సిబ్బందిని అరెస్ట్ చేశారు.కాగా, జనవరి 16న కూడా లీల, ఆమె కుమార్తె కలిసి ఒక వ్యక్తిపై రాళ్లు విసిరినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఆ మహిళలను దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఏపీ మాజీ మంత్రిపై కేసు నమోదు

**అమరావతి, (నినాదం):** అమరావతి : ఏపీ పోలీసులను దూషించిన కేసులో వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నెల్లూరు జిల్లా కావలి టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నె లో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఇరువర్గాల వారూ గాయపడడంతో వారిని కావలి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలోనే వైసీపీ శ్రేణులు మరోసారి కత్తులతో రెచ్చిపోయారు. వైసీపీ నేతలను పరామర్శించేందుకు ఆస్పత్రి వద్దకు వచ్చిన కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసులు, టీడీపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. టీడీపీ శ్రేణులు తమ కార్యకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు సహకరిస్తున్నారని కాకాణి ఆరోపించారు.ఏపీలో వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని, పోలీసు అధికారులు సప్తసముద్రాల అవతల ఉన్నా తీసుకొచ్చి బట్టలూడదీస్తామంటూ తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేశారు. టీడీపీ వారిని వదిలేది లేదంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ నేత వంటేరు ప్రసన్న వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కాకాణిపై 224, 351/2, 352, 353/2 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

## కర్ణాటక రోడ్డు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

**అమరావతి, (నినాదం):**
: కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన నలుగురు వేదశాల విద్యార్థులు, ఓ డ్రైవర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో దావోస్‌లో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాల ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన వార్త తీవ్ర ఆవేదనను కలిగించింది. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో వారి వాహనం ప్రమాదానికి గురైంది. బాధితులకు అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వేద విద్యార్థుల అకాల మరణంతో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా కూటమి ప్రభుత్వం తరఫున ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు, డ్రైవర్ మృతి చెందడంతో ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కర్ణాటకలోని హంపి పర్యటనకు వెళ్తున్న వారి వాహనం సింధనూరు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై వేద పాఠశాల విద్యార్థులు మరణించడం బాధాకరం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

### కొన్ని చిత్రాలను విడుదల చేసిన నాసా

**లక్నో, (నినాదం):**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణి సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించిన కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. మహాకుంభ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం దర్శనమిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సంక్రాంతి రోజున ప్రారంభమైన (జనవరి 13) మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాట్లు చేసింది యూపీ ప్రభుత్వం. సుమారు లక్ష 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షా 50 వేల టాయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేషన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేశారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో 125 అంబులెన్సులు అందుబాటులో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

# హెచ్‌వీడీసీ తరహా అధునాతన సాంకేతికత

**దావోస్, (నినాదం):**
దావోస్‌లో ఏపీ బృందం పర్యటన కొనసాగుతోంది. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. సమర్థమైన పవర్ ట్రాన్స్ మిషన్ కోసం రాష్ట్రంలో హెచ్‌వీడీసీ తరహా అధునాతన సాంకేతికతను అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'రాష్ట్రంలో 3 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల కడప, అనంతపురం, తాడేపల్లిగూడెం ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను మళ్లీ పరిశీలించి వాటిని గ్రౌండింగ్ చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని భరత్ కౌశల్‌కు విజ్ఞప్తి చేశాను. కంపెనీ సహచరులతో చర్చించి ఎ÷–లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే సిస్టమ్‌లను హిటాచీ అభివృద్ధి చేస్తోందని భరత్ కౌశల్ వివరించారు' అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను హెల్త్‌కేర్ టెక్నాలజీ హబ్‌గా మార్చేందుకు సహకారం అందించాలని డబ్ల్యూఈఎఫ్ హెల్త్‌కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌ను మంత్రి నారా లోకేశ్ కోరారు. దావోస్‌లో శ్యామ్ బిషన్‌తో ఆయన భేటీ అయ్యారు. స్వర్ణాంధ్ర–2047 లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచస్థాయి ఆరోగ్య ప్రమాణాలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు చేపట్టేందుకు మద్దతునివ్వాలని కోరారు. భారత్‌లో 'మెడిసిన్ ఫ్రం ద స్కై' కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నట్లు శ్యామ్ బిషన్ తెలపగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఆ సేవలను ప్రారంభించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఏఐ, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను వినియోగించాలని యోచిస్తున్నట్లు శ్యామ్ బిషన్ వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ ఛైర్మన్ జాన్ డ్రూతో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో ట్రేడ్ హబ్ ఏర్పాటు చేయాలని.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు నెలకొల్పాలని కోరారు. చిన్న తరహా పరిశ్రమలకు గ్లోబల్ మార్కెట్ యాక్సెస్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో 13 డబ్ల్యూటీసీ సెంటర్లు పనిచేస్తుండగా 7 నిర్మాణంలో ఉన్నాయని జాన్ డ్రూ తెలిపారు. మరో 9 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఇండియా బెస్ట్ ట్రేడ్ హబ్‌లను ప్రాంతీయ మార్కెట్లకు అనుసంధానించే యోచనలో ఉన్నట్లు వివరించారు. ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని జాన్ డ్రూ తెలిపారు.

# ఏపీలో బీజేపీ పగ్గాలపై దగ్గుబాటి పురందేశ్వరి స్పందన ఇదే !

**అమరావతి, (నినాదం):**
ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీకి అధ్యక్షురాలిగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికి పోటీగా మరికొందరు సిద్ధంగా ఉండడంతో మరోసారి ఆ పదవిపై ఆమె స్పందించారు.ఏడాదిన్నర కాలంగా ఏపీలో బీజేపీ అధ్యక్షురాలిగాపనిచేస్తున్న ఆమెకు పోటీగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి , ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధితో పాటు మరికొందరు ఉన్నారు.ఇటీవల జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసినా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ మరోసారి అధ్యక్ష పదవిపై స్పందించారు. అధిష్టానానికి నాపై నమ్మకం ఉంది. ఏ పదవిచ్చినా నేను తీసుకుంటా. ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసులో ఎందరైనా ఉండవచ్చు. తప్పులేదు. ఈ విషయంలో కేంద్ర నాయకత్వం



టీంను ఏర్పాటు చేసి అధ్యక్షుని పేరును ఖరారు చేస్తుందని అన్నారు.గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ మెజారిటీ సాధించడంలో పురందేశ్వరి కీలక పాత్రను పోషించారు. అటు బీజేపీ అధిష్టానాన్ని, ఇటు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లతో ఘన విజయాన్ని సాధించింది.వైసీపీ ) కేవలం 11 స్థానాలతోనే సరిపెట్టుకుంది. టీడీపీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. జనసేన21కి 21 స్థానాలు సొంతం చేసుకుంది . ఇక బీజేపీమొత్తం 10 చోట్ల పోటీ చేయగా 8 సీట్లలో గెలుపొందింది. ఇక 25 పార్లమెంట్ స్థానాలకు గాను కూటమి 21 స్థానాను కైవసం చేసుకుంది. పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందింది.

# బీజేపీకి షాకిచ్చిన నితీశ్ కుమార్..

### మద్దతు ఉపసంహరించుకున్న బీహార్ సీఎం

**బిహార్, నినాదం):**
బీజేపీకి బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ షాకిచ్చారు. ఏడాదిన్నరగా జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో బీజేపీ నేతృత్వంలోని బీరెన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. ఆ రాష్ట్రంలో జేడీయూకి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. మేఘాలయాలో అధికారంలో ఉన్న కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ సైతం కొన్ని నెలల క్రితమే మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే. NPP నిర్ణయం ప్రకటించిన నెలల వ్యవధిలోనే నితీశ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకోవడం కాగా, మణిపూర్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ ఆరు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత కొన్ని నెలలకే అధికార పార్టీ సంఖ్యను పటిష్టం చేస్తూ ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. దీంతో ప్రస్తుతం అక్కడ జేడీయూకి కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగిలారు. ఇక 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ప్రస్తుతం బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ నేపథ్యంలో నితీశ్ పార్టీ నిర్ణయంతో బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపదు. కానీ కేంద్రంలోని బీజేపీకి, బీహార్‌లో జేడీయూ కీలక మిత్రపక్షంగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు బీజేపీకి నితీశ్ కుమార్ మద్దతు ఎందుకు ఉపసంహరించుకున్నారనే విషయంపై స్పష్టతలేదు

# 'శీష్ మహల్' ఆప్ మోసాలకు నిలువుటద్దం: మోదీ

**న్యూఢిల్లీ, నినాదం):**
ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ఆప్ ఆద్మీ పార్టీ రోజుకో హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ తన కోసం కోట్లు వెచ్చించి 'శీష్ మహల్' నిర్మించుకున్నారని, ఆప్ మోసాలు, నయవంచనకు ఇదే నిదర్శనమని చెప్పారు. బీజేపీ కార్యకర్తలతో 'ఆన్‌లైన్' ముఖాముఖీలో మోదీ బుధవారంనాడు మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదని ఓటర్లు కోపంతో ఉన్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి బూత్ నుంచి 50 శాతం ఓట్లతో బీజేపీ విజయం సాధించేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. 'ఆప్' విపత్తును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీలో చాలా చోట్ల ఓడిపోతున్నామని గ్రహించినందువల్లే ఆప్ రోజుకో వాగ్దానం చేస్తోందని, పూర్వాంచల్ ప్రజలను ఢిల్లీ నుంచి పంపించేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆప్, కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల గత 25 ఏళ్లుగా ఢిల్లీ ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఆప్‌ను సాగనంపడటం వల్ల అభివృద్ధి భారతంలో అభివృద్ధి చెందిన ఢిల్లీ కలను సాకారం చేసేందుకు మార్గం సుగమమవుతుందని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు జడ్జిలు నియామకం

**న్యూఢిల్లీ, నినాదం):**
తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎద, జస్టిస్ మధుసూదనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది.తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియామకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది.కానీ ప్రస్తుతం 28 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. మరో ఏడుగురు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే తెలంగాణ హైకోర్టులో పలు ఖాళీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు న్యాయమూర్తుల పేర్లను సిఫార్స్ చేశారు. వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు.

## దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు

### చంద్రబాబు, రేవంత్, ఫడ్ణవీస్‌ల కలయిక




**దావోస్, (నినాదం):**
దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ లో మూడో రోజు పర్యటిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బుధవారం వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. అలాగే యునీలీవర్, డీపీ వరల్డ్ గ్రూపు, పెట్రోలియం నేషనల్ బెర్హాద్ (పెట్రోనాస్), గూగుల్ క్లౌడ్, పెప్సీకో, ఆస్ట్రా జెనెకా సంస్థల అధిపతులు, బిల్ గేట్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధితోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. తర్వాత దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబ్రేషన్, గ్రీన్ హైడ్రోజన్ ? పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలకు చంద్రబాబు హాజరవుతారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించనున్నారు.

# రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు

### విడుదల చేయాలని హుడ్కో నిర్ణయం

**అమరావతి, (నినాదం):**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయని ఆయన స్పష్టం చేశారు.గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది.అలాంటి వేళ.. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అంతేకాదు.. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే.ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది. ఇక దేశీ, విదేశీ సంస్థలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఆయన కేబినెట్ సహచరులు దావోస్‌లో పర్యటిస్తున్నారు.ఇంకోవైపు గత ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు జరగలేదు. సరికదా.. ఉన్న పరిశ్రమ అమర రాజా సైతం పక్క రాష్ట్రానికి తరలిపోయింది. అలాగే లూలు సంస్థ సైతం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. కానీ చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తిరిన అనంతరం విశాఖ, తిరుపతి, విజయవాడలల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. అలాంటి వేళ.. రాజధాని నిర్మాణానికి హుడ్కో నిధులు కేటాయించడం వల్ల.. ఆ ప్రాంతం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతోందని అక్కడి వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.


## పట్టాలు దాటుతుండగా...

### ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**ముంబై, (నినాదం):**
మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికుల మీద నుంచి రైలు దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించినట్టు వదంతులు వచ్చాయి. దీంతో ఆందోళన చెందిన ప్రయాణికులు చైన్‌లాగి పక్కనున్న పట్టాలు దాటుతున్న క్రమంలో వారిని కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వేగంగా ప్రయాణిస్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయంటూ వదంతులు వ్యాపించాయి. దీంతో రైలులోని ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఆ క్రమంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు చైన్ లాగారు. ఆ క్రమంలో వారంతా రైలు దిగి.. పట్టాలు తాటుతోన్నారు. అదే సమయంలో ఆ రైలు పట్టాలపైకి కర్ణాటక ఎక్స్ ప్రెస్ దూసుకు వచ్చింది. ఈ విషయాన్ని రైలు దిగి వెళ్తున్న ప్రమాణికులు గుర్తించలేదు. దీంతో ఈ ప్రమాదం చోటు చేసుకొంది.

## జువైనల్ హోమ్ బాలికల ఆందోళన

### విచారణకు ఆదేశించిన హోంమంత్రి అనిత



**విశాఖపట్నం, (నినాదం):**
: విశాఖ వ్యాలీ వద్ద ఉన్న జువైనల్ హోమ్ బాలికలు బుధవారం ఆందోళనకు దిగారు. జువైనల్ హోమ్ ప్రహరీ గోడపైకెక్కి నిరసన తెలిపారు. సిబ్బంది తమను వేధిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన పోలీసులు.. ఆందోళనకు దిగిన బాలికలను హోమ్‌లోపలికి పంపించారు. బాలికలు ఆందోళనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత స్పందించారు. ఆరోపణలపై విశాఖ సీపీ, కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మహిళా పోలీసు, తహసీల్దార్ నేతృత్వంలో బాలికలతో మాట్లాడాలని అనిత ఆదేశించారు. తక్షణమే విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏపీలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల

**అమరావతి, (నినాదం):**
ఏపీలో గ్రూప్–1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్‌లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్–1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో మెయిన్స్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్‌లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి బి . నరసింహమూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరిచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## యూజీసీ షాకింగ్ నిర్ణయం


### ప్రజ్ఞాన్ యూనివర్సిటీని తొలగిస్తున్నట్లు ప్రకటన

**ఝార్ఖండ్, (నినాదం):**
యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. జార్ఖండ్‌లోని ప్రజ్ఞాన్ యూనివర్సిటీని యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. యూజీసీ యాక్ట్ 1956 సెక్షన్ 2(f) ప్రకారం ఈ మేరకు ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ పేరును తొలగించినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జార?ండ్ ప్రభుత్వం యూనివర్సిటీ స్థాపన చట్టాన్ని రద్దు చేయడంతోపాటు అది నిబంధనలను పాటించని కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జార్ఖండ్‌కు చెందిన రిజిస్ట్రార్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ గెజిట్ మార్చిలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. జార?ండ్ ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ చట్టం 2016 ప్రకారం ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించబడింది. 2016 ఆగస్టు 3న యూజీసీ జాబితాలో చేరింది. అయితే ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ యాక్ట్ 2016'ని 2024లో ఆ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ రిజల్యూషన్ ప్రకారం, ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ 2016 సంవత్సరంలో స్థాపించిన తర్వాత కూడా ఉనికిలోకి రాలేదు. అక్కడ బోధన జరుగుతున్నట్లు ఎలాంటి ఆధారాలు యూజీసీకి సమర్పించలేదు. పైగా యూజీసీ పంపిన టెలిఫోన్ కాల్‌లు, ఇమెయిల్‌లకు యూనివర్సిటీ స్పందించలేదు. ఈ క్రమంలో జార?ండ్ ప్రభుత్వ హయ్యర్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ మార్చి 20, 2024న జార?ండ్ గెజిట్‌లో.. ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యాక్ట్, 2016ను రద్దు చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. 2016లో విశ్వవిద్యాలయం ప్రారంభమైనప్పటి నుంచి విద్యా కార్యకలాపాలను ప్రారంభించడంలో విఫలమైందని తీర్మానంలో హైలైట్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జార్ఖండ్ చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం గుర్తింపు పొందిన యూనివర్సిటీల జాబితా నుంచి యూజీసీ అధికారికంగా ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని తొలగించింది.

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఆ దేశ జనాభాలో సుమారు 50 లక్షల (1.47 శాతం) మంది భారతీయులున్నారు. వీరిలో మూడోవంతు మంది అమెరికాలో పుట్టినవారే. మిగిలిన వారంతా వలసదారులు. న్యాయపరంగా ఎలాంటి అవరోధం లేకపోతే.. సంతకం చేసిన 30 రోజుల్లో ఈ ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ



**అమరావతి, (నినాదం):**
తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ విచారణకు హైకోర్టు రిటైర్ట్ జడ్జి జస్టిస్ సత్యనారాయణ మూర్తిని నియమించింది. విచారణ జరిపి 6 నెలల్లో నివేదిక ఇవ్వాలని కోరింది.వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుపతిలో టోకెన్ల కేంద్రాలను నెలకొల్పింది. అయితే ఈనెల 8వ తేదీన పద్మావతి పార్కులో నెలకొల్పిన టోకెన్ల వద్ద జరిగిన తొక్కిసలాటలో 6 గురు చనిపోగా 50 మంది వరకు భక్తులు గాయపడ్డారు. టీటీడీ చరిత్రలో ఎన్నడూ జరుగని విధంగా తొక్కిసలాట జరగడం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో టీటీడీ, కూటమి ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి.స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెంటనే ఆసుపత్రిలో చికిత్స పొందిన క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్నిప్రకటించారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరికి రూ. 5 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ. 2లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు.ఈ తొక్కిసలాటలో పోలీసు, అధికారుల వైఫల్యం ఉందంటూ ఎస్పీ సుబ్బారాయుడుతో పాటు డీఎస్పీని, గోశాల అసిస్టెంట్‌ను డైరెక్టర్‌ను అక్కడి నుంచి బదిలీ చేశారు. టీటీడీ పాలక మండలికి కూడా ముఖ్యమంత్రి చివాట్లు పెట్టిన విషయం తెలిసిందే .

## విశాఖలో రోడ్డు ప్రమాదం.. దంపతులు మృతి

**అమరావతి, (నినాదం):**
విశాఖలోని అగనంపూడి టోల్‌గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. టిప్పర్ ఢీకొని బైక్‌పై ప్రయాణిస్తున్న గొర్లె మన్మథరావు, అరుణకుమారి అక్కడికక్కడే మృతి చెందారు. టిప్పర్ డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడపడం వల్లే స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-గన్‌ఫౌండ్రీ, మెజనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001

**స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)**
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి/ల కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 లోని 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 9తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని 16.01.2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు), యజమాని (లు) పేరు & చిరునామా | తనఖాపెట్టిన ఆస్తుల వివరణ | బకాయి మొత్తము |
|---|---|---|---|
| 1 | శ్రీమతి యాస సునీత భర్త యాస రాజిరెడ్డి, ఇ.నెం. 9-37, శ్రీ రామ్ నగర్, ఉప్పల్ బస్ డిపో ప్రక్కన, పీర్జాదిగూడ, హైదరాబాద్-092 బిజినెస్ చిరునామా: మెస్సర్స్ సంతోష్ రైస్ ట్రేడర్స్, షాప్ నెం. జి-1, ప్లాట్ నెం. 71, హెచ్‌ఎస్ రెసిడెన్సీ, బుద్ధ నగర్, ఉప్పల్ బస్ డిపో, హైదరాబాద్-500092. హామీదారు: శ్రీమతి యాస భారతి భర్త యాస పాండు రంగారెడ్డి, ఇ.నెం. 9-37, శ్రీ రామ్ నగర్, ఉప్పల్ బస్ డిపో ప్రక్కన, పీర్జాదిగూడ, హైదరాబాద్-092. ఆఫీస్ అడ్రస్: డిసబుల్డ్ & సీనియర్ సిటిజన్స్ తెలంగాణ ప్రభుత్వ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, లక్డీకాపూల్, హైదరాబాద్-04. ఖాతా నెం.లు 62275777061, 62275777561 సిసి-62473317521 డిమాండ్ నోటీసు తేది: 10.10.2024. బ్రాంచ్: హుస్సేని ఆలం (20068) | శ్రీమతి యాస సునీత తండ్రి శ్రీ వై. రాజిరెడ్డి పేరున ఉండి సబ్ రిజిస్ట్రార్ ఉప్పల్ వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 7548/2012 తేది: 27.07.2012 ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ ఉప్పల్ అధికార పరిధిలో రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పీర్జాదిగూడ గ్రామం మరియు గ్రామ పంచాయతీలో 167 చ.గ.లు లేదా 139.62 చ.మీ.ల విస్తీర్ణము, సర్వే నెం.లు 10/1, 10/2 & 5 భాగములోని ప్లాట్ నెం. 108 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 103, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 109, పడమర: ప్లాట్ నెం. 107. | 10.10.2024 నాటికి రూ. 33,40,620/- + వడ్డీ, ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు అదనము |
| 2 | శ్రీ అడ్ల సుధాకర్ రెడ్డి తండ్రి శ్రీ ఎ. రామ్ రెడ్డి ఇ.నెం. 4-9-750/ఇ, లెక్చరర్స్ కాలనీ, కుంట్లూర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505. ఆఫీస్ అడ్రస్: శ్రీ అడ్ల సుధాకర్ రెడ్డి తండ్రి శ్రీ ఎ. రామ్ రెడ్డి, లారీ ట్రాన్స్‌పోర్ట్, ఇ.నెం. 4-9-750/ఇ, లెక్చరర్స్ కాలనీ, కుంట్లూర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505. ఖాతా నెం.లు 65169902786, 65170698404. డిమాండ్ నోటీసు తేది: 14.11.2024 బ్రాంచ్: శంషాబాద్ (20802) | శ్రీ అడ్ల సుధాకర్ రెడ్డి తండ్రి శ్రీ ఎ. రామిరెడ్డి పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, సబ్ రిజిస్ట్రార్ వనస్థలిపురం వద్ద నమోదైన సేల్ డీడ్ నెం. 6333/2013 తేది: 13.06.2013 ప్రకారం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం క్రింద కమ్మగూడ గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, తుర్కయంజాల్ రెవెన్యూ గ్రామం వద్ద సర్వే నం. 244లో 700 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా కలిగి మరియు 125 చ.గ.లు లేదా 104.50 చ.మీ.లకు సమానమైన ఏరియా విస్తీర్ణము, ప్లాట్ నెం. 3పై నిర్మింతమైన నెం. 1-69/2 గల ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 2, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. | 14.11.2024 నాటికి రూ. 4,03,763/- + వడ్డీ, ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు అదనము |

ప్రదేశము: హైదరాబాద్, తేది: 16.01.2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ప్రజాస్వామ్యంలో మీడియా 4వ స్తంభం




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 22, (నినాదం న్యూస్):** ప్రజా స్వామ్యంలో మీడియా ప్రజల పక్షాన వ్యవహరిస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఇండియన్ జర్నలిస్టు యూనియన్) మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజా స్వామ్యం– మీడియం బాధ్యతపై నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. ప్రజా స్వామ్యంలో మీడియా 4వ స్తంభంల పనిచేస్తుందని పేర్కొన్నారు. సమా జానికి జర్నలిస్ట్‌లు డాక్టర్లు అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# జిల్లా న్యాయమూర్తికి నూతన కాలమానిని అందించిన టీఎన్జీవోల సంఘం



**కరీంనగర్, జనవరి 22(నినాదం న్యూస్):** జిల్లా కోర్టులో జిల్లా న్యాయమూర్తి ఛాంబర్‌లో ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి బి. ప్రతిమ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిల్లా కలెక్టర్, టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులచే ఆవిష్కరించబడిన టీఎన్జీవోల సంఘం 2025 డైరీని అందజేయడం జరిగింది అదే విధంగా జ్యూడిషియల్ సిబ్బంది కూడా డైరీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీ వోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ రావు, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మీకాంత్ రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు

-వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**సుల్తానాబాద్ ,జనవరి 22 (నినాదం న్యూస్):** రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమా దాలను నివారించగలమని పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు అన్నారు.జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాలను పురస్కరించుకొని బుధ వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని డీసీఎం వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు పోడెటి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో రోడ్డు భద్రత వారోత్సవాలు ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిటిఓ రంగారావు, ఎంవిఓ మధు హాజరై, మా ట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క రు పాటిస్తూ గమ్యస్థానానికి చేరుకోవాలని అన్నారు. వాహనదారులు బయ టకు వెళ్లేటప్పుడు, కుటుం బ సభ్యులు తమ కోసంవెయ్యి కళ్లతోఎదురుచూ స్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాల న్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతేకుటుంబం మొ త్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడుతప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రాణాల కంటే ముఖ్యమయి నది ఏది లేదని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగి న జాగ్రత్తలు తప్పక పాటించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా వ్యాన్ డ్రైవర్ల కు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధన గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎం అసోసియేషన్ అధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు లంక దాసరి రాజశేఖర్, కనవేణి రమేష్, ఐలయ్య, పరమేశ్వర రావు, వ్యాన్ డ్రై వర్లు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకి ఇందిరమ్మ గృహాలు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం న్యూస్):**ఉగాది పండగ నుండి ప్రతి తెల్ల రేషన్ కార్డు వారికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులలో బుధవారం ప్రజా పాలన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు మాఫీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామని, అలాగే2వ సంవత్సరం ప్రారంభంలోనే మరో 4నూతన సంక్షేమ పథకాల అమలుకు కార్యచరణచేపట్టమని అన్నారు. గత ప్రభుత్వం దళిత బంధు పేరున డబ్బులు వసూలు చేసిన నాయకులు ఉన్నారని తమ ప్రభుత్వంలో ఏఒక్కరు సంక్షేమ పథకాలకు డబ్బులు అడిగే వారే లేరని ఎవరు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. మున్సిపల్ పరిధిలో కోటి రూపాయల పనులు చేపట్టామని త్వరలో మరో 15 కోట్ల రూపాయలపనులను చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఒక కోటిన్నర రూపాయలతో పూసల రోడ్డు సెంట్రల్ లైటింగ్ త్వరలోనే పూర్తి చే స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస, పార్టీ శ్రేణులు సాయిరి మహేందర్, సిద్ధ తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, వేగోళం శంకర్ గౌడ్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిప ల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీఓలతో పాటు అధికారులు, పాల్గొన్నారు.

### అరుదైన మిడ్‌గట్ వోల్వులస్

# శస్త్రచికిత్స నిర్వహించిన మెడికవర్

*నెలలు నిండకుండా పుట్టిన నవజాత శిశువు ప్రాణాలను కాపాడిన వైద్యులు*



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** 11నవంబర్ 2024న 36 వారాల గర్భధారణ సమయంలో 1.79 కిలోల బరువుతో జన్మించిన ఆడపిల్ల, పిత్త వాంతులు మరియు మూత్రం తగ్గడం వంటి లక్షణాలతో 17 నవంబర్ 2024న NICUలో చేర్చడం జరిగింది. అడ్వాన్స్‌డ్ దయాగ్నస్టిక్ ఇమేజింగ్ ద్వారా మిడ్‌గట్ వాల్వులస్ మరియు మాల్‌రో టేషన్‌తో శిశువు బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగింది. అనంతరం శిశువుకు 20 నవంబర్ 2024న డాక్టర్ మధు మోహన్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె డాక్టర్ నవిత ఎమ్, మరియు డా. వంశీ రెడ్డి బృందం సుమారుగా 4 గంటలు కష్టపడి శస్త్రచి కిత్స నిర్వహించి డ్యూడెనమ్‌ను నిదారుగా చేసి, మెసెంటరీని వెడల్పు చేయడం, సంశ్లేషణలను విడుదల చేయడం, అపెండెక్టమీ మరియు ప్రేగులను తిరిగి వాటి స్థానంలో ఉంచడం జరిగింది. శస్త్రచికిత్స తర్వాత శిశువుని NICUలో ఉంచి యాంటీ బయాటిక్స్ పోషకాహారం అందించడం జరిగింది. ఒక వారంలోనే నోటి ద్వారా ఫీడ్‌ను అందించేలాగా పురోగతి సాధించింది. శిశువు 27 నవంబర్ 2024న స్థిరమైన స్థితిలో 1.77 కిలోల బరువుతో డిశ్చార్జ్ చేయబడింది. డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె మాట్లాడుతూ "మిడ్‌గట్ వాల్వులస్ విత్ మాల్‌రోటేషన్ అనేది ప్రాణాంతక పరిస్థితి, దీనికి సకాలంలో చికిత్స చాలా అవసరం. మాల్‌రోటేషన్ అనేది పుట్టుకతో వచ్చే (పుట్టుకలో ఉన్న) పరిస్థితి, ఇది శిశువు యొక్క చిన్న పెద్ద ప్రేగులను వారి పొత్తికడుపు (బొడ్డు) లోపల ఉంచడాన్ని ప్రభావితం చేస్తుంది. పిండం అభివృద్ధి ప్రారంభంలో ప్రేగులు ఏర్పడతాయి. ఆ ప్రక్రియలో భాగంగా, పేగులు సరైన స్థానానికి చేరుకునే వరకు చుట్టుకొని తిరుగుతాయి మరియు ఉదర గోడకు జోడించబడతాయి. కానీ కొన్ని సందర్భాల్లో, అవి సరిగ్గా కాయిల్ రొటేట్ చేయవు.
దీన్నే ఇంటెస్టినల్ మాల్రోటేషన్ అంటారు. వోల్వులస్ అనేది మీ పిల్లల ప్రేగులకు రక్త సరఫరాను రాజీ చేసే ప్రేగు లను అసాధారణంగా తిప్పడం. ఇది మాల్రోటేషన్ యొక్క ప్రధాన సమస్య అని అన్నారు. సెంటర్ హెడ్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ నవజాత శిశువులో పేగు సంబంధమైనలోపంతో కూడిన మిడ్‌గట్ వాల్వులస్‌కు సంబంధించిన అరుదైన మరియు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా కావడం ఇది ఆసుపత్రి యొక్క అధునాతన పీడియాట్రిక్ సర్జికల్ నైపుణ్యం నియోనాటల్ కేర్ సామర్థ్యాలను నిదర్శనం అని అన్నారు.

# మట్కా ఆడుతున్న యువకుడిపై కేసు నమోదు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 22(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ మట్కా ఆడుతున్న ఓ యువకున్ని మంగళవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్టు కాగజ్‌నగర్ టౌన్ సీఐ పీ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తమకు అందిన పక్కా సమాచారం మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్ లో ఆకస్మిక తణిఖీలు చేపట్టగా.. పోతుల సాయికిరణ్ అనే యువకుడు తన ఇంటి వద్ద ఆఫ్ లైన్, ఆన్ లైన్ మట్కా ఆడుతూ పట్టుబడ్డాడు. అతని వద్ద ఉన్న మట్కా చిట్టీలు, మొబైల్ ఫోన్, కెమెరా స్టాండ్, ఒక ప్రింటర్, రూ. 5 వేల నగదును స్వాధీనపరచుకుని టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తహసిల్దార్ ముందు ప్రవేశపెట్టి బైండ్ ఓవర్ చేసినట్టు సీఐ వెల్లడించారు. కాగజ్‌నగర్ లో ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ మట్కా, జూదం, ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

# 117 కిలోల గంజాయి దహనం



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 22(నినాదం న్యూస్):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 53 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 117.8 -కిలోలను, ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూరు వద్దగల వెంకటరమణ ఇన్సినిరేటర్స్ సెంటర్ లో బుధవారం దహనం చేశామన్నారు. దహనం చేసిన గంజాయి విలువ సుమారు 74 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటన లో వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గా జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్, కమిటీ సభ్యులుగా అదనపు ఎస్పీ ప్రభాకర రావు, కాగజ్ నగర్ డిఎస్పి రామనుజం ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఎన్ డి పి ఎస్ యాక్ట్‌లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 53 కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేశామని తెలిపారు. కొందరు అక్రమార్జనలో భాగంగా, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను సాగు చేసినా, రవాణా చేసినా, అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కరీంనగర్‌లో గంజాయి దహన కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పి ప్రభాకర్ రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ అధికారులు పాల్గొన్నారు.

**UNITY Small Finance Bank**
**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ.
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.
రూల్ 3తో చదవుబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేచబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| క్ర.సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1 | రుణగ్రహీత(లు) పేరు: 1) మదీనా కిరణ్ అండ్ జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత) 2) మహమ్మద్ అక్బర్ (సహ-రుణగ్రహీత) 3) మహమ్మద్ జుబేదా బేగం (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 25/11/2022 రుణ ఖాతా సంఖ్య: - USFBWARLOAN000005007036 రుణం మొత్తం: రూ. 2,589,335.00 ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ.2633296.80/- (ఇరవై ఆరు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల తొంభై ఆరు మరియు ఎనభై పైసలు మాత్రమే) (10/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | వర్ధన్నపేట్ ఆర్ఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని, వరంగల్ జిల్లా, వర్ధన్నపేట్ (మం), కత్రియాల్ (గ్రా) వద్ద ఉన్న 242.00 చదరపు గజాలు లేదా 202.33 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమిలోని సర్వే నెం. 566లో ఉన్న ఇం.నెం. 1-54/4 గల భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: కత్రియాల నుండి కదారిగూడెంకు పోవు రోడ్డు, దక్షిణం: బండారి యెల్లయ్య యొక్క ఓపెన్ ప్లేస్, తూర్పు: బండారి రాములు ఓపెన్ ప్లేస్, పడమర: బండారి యెల్లయ్య ఓపెన్ ప్లేస్. |
| 2 | రుణగ్రహీత(లు) పేరు: 1) శివ సాయి వెజిటేబుల్ మార్కెట్ (రుణగ్రహీత) 2) యెనాబోయిన కృష్ణ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) యెనాబోయిన కలమ్మ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28-05-2022 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005003243 రుణ మొత్తం: రూ.10,38,203.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ.10,27,560.96/- (రూపాయలు పది లక్షలు ఇరవై ఏడు వేల ఐదు వందల అరవై మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే) (07/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | జి.పి బస్వాపూర్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బస్వాపూర్ గ్రామం వద్ద ఉన్న 280 చ.అ.లు ఆర్.సి.సి. రూఫ్ ఏరియా మరియు 306 చ.అ.ల ఎ.సి. షీట్ రూఫ్ ఏరియా, 200.64 చ.అ.లకు సమానమైన లేదా 240 చ.గ.ల విస్తీర్ణము గల రెండు గదులు, ఒక హాలు మరియు ఓపెన్ ప్లేస్ కలిగి ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 443, నెం. 3-29 (గ్రామకంఠం) గల గృహం యావదాస్తి. (మరియు ఇక్కడ జతపరచబడిన ప్రణాళిక) సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్డు. దక్షిణం: బిజ్జెంకి దామోదర్ రెడ్డి ఇల్లు, తూర్పు: 20-0" వెడల్పు రోడ్డు. పశ్చిమం: నరల చంద్రయ్య ఇల్లు. |
| 3 | రుణగ్రహీత(లు) పేరు: 1) టి బాల్‌రాజ్ గౌడ్ మోటార్‌సైకిల్ వర్క్స్ (రుణగ్రహీత) 2) తోటకూర శ్రీకాంత్ గౌడ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) తోటకూర రేణుక (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 29/11/2022 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005006162 రుణ మొత్తం: రూ. 30,63,751/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 3069370.06/- (రూపాయలు ముప్పై లక్షలు అరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై మరియు ఆరు పైసలు మాత్రమే) (10/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అంబర్‌పేట్, న్యూ పటేల్ నగర్ వద్ద ఉన్న 102.00 చ.మీ.లకు సమానమైన లేదా 122.00 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 2-3-603/49/98/1 (పిటిఐఎన్ నెం. 116500008) గల గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 13-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నం. 2-3- 63/49/98/9/ఎ, తూర్పు: 16-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఇల్లు. |
| 4. | రుణగ్రహీత(లు) పేరు: 1) విఘ్నేష్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2) చింతల సురేష్ (సహ-రుణగ్రహీత) 3) చింతల స్వరూప (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 30/06/2022 రుణ ఖాతా సంఖ్య: - USFBWAR-LOAN000005003736 రుణ మొత్తం: రూ. 35,66,030/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 10/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 3431971.35/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షలు ముప్పై ఒకటి వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) (10/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | సబ్ జిల్లా ఘన్‌పూర్ స్టేషన్ (2102) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధి క్రింద చిన్నపెండియాల గ్రామ పంచాయతీ పరిధిలోని జనగాం జిల్లా, చిల్పూర్ మండలం, చిన్నపెండియాల గ్రామం వద్ద ఉన్న ఇంటి నెం. 8-38, సర్వే నెం. 21/సి గల 575 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడిప్రదేశముతో భవనము, 177.811 చ.మీ.లకు సమానమైన 212.66 చ.గ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లేస్‌తో గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పూజారి ఉమా ఓపెన్ ప్లేస్, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్డు, తూర్పు: ఎడ్ల నర్సయ్య ఇల్లు, పశ్చిమం: చుక్కా రవి ఇల్లు. |
| 5. | రుణగ్రహీత(లు) పేరు: 1) ఫ్రెష్ & ఫ్రెష్ ఆక్వా (రుణగ్రహీత) 2) మొహమ్మద్ మక్సూద్ అలీ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) రేష్మా బేగం (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 29/04/2022 & 26/09/2023 రుణ ఖాతా సంఖ్య: - CFSLHYD-LOAN000005002783 & USFBHYD-LOAN000005012476 రుణ మొత్తం: రూ.30,69,716.00/- & రూ.15,70,824.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 06/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 44,41,386.50/- (రూపాయలు నలభై నాలుగు లక్షలు నలభై ఒక్క వేల మూడు వందల ఎనభై ఆరు మరియు యాభై పైసలు మాత్రమే) (03/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు. | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కర్వాన్, మహబూబ్ కాలనీ వద్ద ఉన్న (కామన్ ఏరియాలు మరియు స్టెయిర్‌కేస్‌తో కలుపుకొని) 240.00 చ.గ.లలోని 50.16 చ.మీ.లకు సమానమైన లేదా 60.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు విడి మున్సిపల్ నంబర్ 13-5-431/ఎ/192/బి (పిటిఐ నం. 1135500875) గల రెండవ అంతస్తు యొక్క స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 14-6 వెడల్పు రోడ్డు వైపుగా ఖాళీ ప్రదేశం, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం. 13-5-431/ఎ/186, తూర్పు: పొరుగువారి ఇంటి నెం. 13-5-431/ఎ/193/1, పడమర: 20 వెడల్పు రోడ్డు వైపుగా ఖాళీ ప్రదేశం. |
| 6 | రుణగ్రహీత(లు) పేరు: 1) మహదేవ్ పేపర్ ప్రొడక్ట్స్ (రుణగ్రహీత), 2) ప్రశాంత్ పైల్లా (సహ-రుణగ్రహీత) 3) పైల్లా ప్రసన్న (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 29/01/2023 & 23/05/2024 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005007509 & USFBHY-DMSME000000760 రుణ మొత్తం: రూ.42,52,203.00/- & రూ.30,31,105.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 06/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 71,66,003.93/- (రూపాయలు డెబ్బై ఒకటి లక్షల అరవై ఆరు వేల మూడు మరియు తొంభై మూడు పైసలు మాత్రమే) (05/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | జి.పి. మోరిపిరాల, యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ (మం) మండలం, మోరిపిరాల గ్రామం, ఆత్మకూర్ గ్రామం వద్ద ఉన్న 1011.717 చ.మీ.లకు సమానమైన లేదా 1210 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, సర్వే నెం. 134/2/1లోని ఖాళీ భూమి (నివాస/వాణిజ్య జోన్) గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: పన్నాల ఇంద్రారెడ్డి భూమి, దక్షిణం: సామ సంజీవ రెడ్డి భూమి, తూర్పు: 33 అ.ల రోడ్డు, పడమర: పన్నాల ఇంద్రా రెడ్డి భూమి. |
| 7 | రుణగ్రహీత(లు) పేరు: 1) అనిల్ కుమార్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2) అనిల్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) ఎ ప్రవంతి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 24/02/2023 & 26/07/2024 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005008200 & USFBHY-DMSME000002158 రుణ మొత్తం: రూ.61,44,170.00/- & రూ.2,062,789.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 81,49,150.91/- (రూపాయలు ఎనభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల నూట యాభై మరియు తొంభై ఒక్క పైసలు మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామ పంచాయతీ, నాగారం గ్రామ శివారు దమ్మాయిగూడ వద్ద ఉన్న సర్వే నెం. 411లోని 195 చ.గ.ల విస్తీర్ణము గల భూమి, రివైజ్డ్ ప్లాట్ నెం. 25ఎ (పాత నెం.34) లోని ఇంటి నెం. 8-187 (పాత నం. 8-32/11) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: రివైజ్డ్ ప్లాట్ నం. 2 (పాత ప్లాట్ నం. 30 భాగం & 31 భాగం), పశ్చిమం: 25 వెడల్పు రోడ్, ఉత్తరం: రివైజ్డ్ ప్లాట్ నం. 26 (పాత ప్లాట్ నం. 33), దక్షిణం: రివైజ్డ్ ప్లాట్ నం. 25 (పాత ప్లాట్ నం. 35). |
| 8 | రుణగ్రహీత(లు) పేరు: 1) అన్సారీ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2) టి ఎండి ఖాసిమ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) ఫర్హానా బేగం (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 30/01/2024 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005015170 రుణ మొత్తం: రూ. 50,85,697.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 06/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 52,19,763.10/- (రూపాయలు యాభై రెండు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల అరవై మూడు మరియు పది పైసలు మాత్రమే) (03/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పటాన్‌చెరు, జి.పి. పాటి ఘనాపూర్ గ్రామం వద్ద ఉన్న 267 చ.గ.లు లేదా 223.2 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 223, 224 మరియు 225లోని ఖాళీ ప్లాట్ నెం. 117 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: పొరుగు ఓపెన్ ల్యాండ్, పడమర: ప్లాట్ నెం. 119 & 120, ఉత్తరం: పొరుగువాకి ఖాళీ భూమి, దక్షిణం: 25' వెడల్పు ప్రో రోడ్. |
| 9 | రుణగ్రహీత(లు) పేరు: 1) గంగ ఎలక్ట్రికల్స్ (రుణగ్రహీత) 2) జవ్వాజీ శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) జవ్వాజీ జ్యోతి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 30/11/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005013947 రుణం మొత్తం: రూ. 1,01,18,200.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 06/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ.1,01,58,316.36/- (రూపాయలు ఒక కోటి ఒక లక్ష యాభై ఎనిమిది వేల మూడు వందల పదహారు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) (03/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ (పూర్వపు బాలాపూర్ గ్రామ పంచాయతీ క్రింద) క్రింద, బాలాపూర్ రెవెన్యూ మండలం (పూర్వపు సరూర్ నగర్ రెవెన్యూ మండలం), బాలాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 348 మరియు 349 లలోని 250.83 చ.మీ.లకు సమానమైన 300 చ.గ.ల విస్తీర్ణము గల భూమితో 891 చ.అ.ల ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియా కలిగిన ప్లాట్ నెం.లు 20 మరియు 20ఎ లోని ఇంటి నెం. 4-122 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 25 వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం. 29 మరియు 30, ఉత్తరం: సర్వే నం.348 మరియు 349 లోని పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం.21. |
| 10 | రుణగ్రహీత(లు) పేరు: 1) కవడపు అండ్ అసోసియేట్స్ (రుణగ్రహీత) 2) కె. కిరణ్ కుమార్ రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) శైలజా వుండేల (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 13/07/2022 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005003863 రుణ మొత్తం: రూ.2,00,00,000.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 03/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 1,87,31,432.50/- (రూపాయలు ఒక కోటి ఎనభై ఏడు లక్షలు ముప్పై ఒక వేల నాలుగు వందల ముప్పై రెండు మరియు యాభై పైసలు మాత్రమే) (03/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | శ్రీ కవడపు కిరణ్ కుమార్ రెడ్డిచే యజమానింపబడుతున్న మరియు చెందిఉన్న తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, బాలానగర్ గ్రామం & మండలం, వినాయక్ నగర్ వద్ద ఉన్న 474 చ.గ.లు లేదా 396.26 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 3800.00 చ.అ.ల ఆర్.సి.సి. రూఫింగ్ కట్టుబడి ప్రదేశముతో గ్రౌండ్, మొదటి అంతస్తు కలిగిన మున్సిపల్ నెం. 6-10-113/3 యావదాస్తి. తనఖా పత్రం ప్రకారం: ఉత్తరం: ఆర్. నర్సింగ్ రావు యొక్క ఇంటి నెం.6-10-113/2, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: నాలా, పడమర: 30-'0' వెడల్పు రోడ్డు. |
| 11 | రుణగ్రహీత(లు) పేరు: 1) సాబా ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2) ఎండి అల్లాబక్ష్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) పర్వీన్ బేగం (సహ-రుణగ్రహీత) 4) షామా ఎంటర్‌ప్రైజెస్ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 18/03/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005008752 రుణం మొత్తం: రూ. 97,79,764.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 06/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ.9,568,234.80/- (రూపాయలు తొంభై ఐదు లక్షలు అరవై ఎనిమిది వేల రెండు వందల ముప్పై నాలుగు మరియు ఎనభై పైసలు మాత్రమే) (03/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | ఆస్తి 1: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, బాలానగర్ మండలం, ఫిరోజ్‌గూడ గ్రామం, గౌతమ్ నగర్ వద్ద ఉన్న బ్లాక్ నెం.6, 900 చ.అ.ల కట్టుబడి ప్రదేశం (గ్రౌండ్ + 2 అంతస్తులు) కలిగిన 55.0 చదరపు గజాలు లేదా 45.90 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సర్వే నెం.19 భాగములోని ప్లాట్ నెం. 180/భాగములో ఇంటి నెం. 7-8-307/1/ఎస్ఆర్ & నెం. 7-8-307/1 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం.181, పడమర: ప్లాట్ నెం.180లోని భాగము, ఉత్తరం: 30-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 10-0" వెడల్పు రోడ్డు. ఆస్తి 2: తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి (ఆర్ఓ), ఎస్.ఆర్.ఓ. యొక్క రిజిస్ట్రేషన్ అధికార పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి (పూర్వపు మెదక్) జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 288, 289, 290, 291, 292, 293, 294, 315, 316 & 333 లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ) ఫైల్ పై అప్లికేషన్ నెం. 000454/SKP/LT/U2/HMDA/31122016 లోని లేఅవుట్ పర్మిట్ నెం. 000031/LO/PLG/HMDA/2020 తేది: 22-01-2020 క్రింద కవర్ చేయబడిన విరుసా సెలోనియా నెస్ట్‌లోని 300 చ.గజాలు లేదా 250.84 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ నెం.170 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం.156, పశ్చిమం: 30-0 వెడల్పు రోడ్, ఉత్తరం: 30-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.169. |
| 12 | రుణగ్రహీత(లు) పేరు: 1) వీరెన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ (రుణగ్రహీత) 2) సిద్ధాంతి జితేంద్ర (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) సిద్ధాంతి ప్రీతి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 21/12/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005014346 రుణ మొత్తం: రూ. 65,73,187.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 06/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 6,753,509.06/- (రూపాయలు అరవై ఏడు లక్షల యాభై మూడు వేల ఐదు వందల తొమ్మిది మరియు ఆరు పైసలు మాత్రమే) (03/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | వికారాబాద్ జిల్లా, పర్గి గ్రామం మరియు మండలం, బ్రహ్మాణ్‌పాడ వద్ద ఉన్న సర్వే నెం.లు 301/1, 301/1/ఎ, 301/ఎఎ లలోని మొత్తం 191.63 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 11.63 చ.గ.ల విస్తీర్ణము గల భూమి ప్లాట్ నెం. 1 భాగము మరియు 180 చ.గ.ల విస్తీర్ణము గల భూమి ప్లాట్ నెం. 2 యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: దాత భూమి, ఉత్తరం: 20 అడుగుల రోడ్డు, దక్షిణం: 20 అడుగుల రోడ్డు కొలతలు: 191.63 చదరపు గజాలు. |
| 13 | రుణగ్రహీత(లు) పేరు: 1) కెజిఎన్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2) సిద్దిక్వా ఫాతిమా అఫ్షాన్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) యాహియా మొహియుద్దీన్ సిద్దిఖీ (సహ-రుణగ్రహీత) 4) సయ్యద్ దానిష్ ఉర్ రెహమాన్ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28/11/2022 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005006057 రుణ మొత్తం: రూ. 25,92,546.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 2596253.30/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు తొంభై ఆరు వేల రెండు వందల యాభై మూడు మరియు పైసలు ముప్పై మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | తెలంగాణ రాష్ట్రం (పిటిఐఎన్ నెం. 1051901246), హైదరాబాద్, ఫలక్‌నుమా, అల్-జుబేల్ కాలనీ వద్ద ఉన్న 152.00 చ.గ.లు లేదా 127.68 చ.మీ.ల విస్తీర్ణము గల మునిసిపల్ నెం. 19-4-7/180 గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: పొరుగువారి ఆస్తి, పశ్చిమం: రోడ్డు 20 అడుగుల వెడల్పు, ఉత్తరం: పొరుగువారి ఇంటి నం. 19-4-7/181, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం. 19-4-7/179. |
| 14 | రుణగ్రహీత(లు) పేరు: 1) కొండిన్యా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ (రుణగ్రహీత) 2) నాగరాజ్ గౌడ్ కె (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) కొప్పుల పెంటమ్మ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28/08/2022 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005004703 రుణ మొత్తం: రూ.15,23,052.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ.1509769.20/- (రూపాయలు పదిహేను లక్షల తొమ్మిది వేల ఏడు వందల అరవై తొమ్మిది మరియు ఇరవై పైసలు మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, జెడ్‌పి మెదక్ ఎంపి తూప్రాన్, జిపి నాగులపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, నాగులపల్లి గ్రామం వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ 720.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాలోని 245.81 చ.మీ.లకు సమానమైన లేదా 294.0 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, జిపిహెచ్ నెం. 1-16 గల ఆర్.సి.సి. గృహము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి సి రోడ్, పశ్చిమం: కె. రామచంద్రన్ రెడ్డి యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: మెయిన్ రోడ్డు, దక్షిణం: చిట్టబోయిన దుర్గయ్య మరియు మల్లేష్ ఇల్లు. |
| 15 | రుణగ్రహీత(లు) పేరు: 1) రాజు సెంట్రింగ్ వర్క్స్ (రుణగ్రహీత) 2) షామ్లెట్ రాజు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) షామ్లెట్ ఉమారాణి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28/02/2021 రుణ ఖాతా సంఖ్య: - CFSLHYD-LOAN000005000463 రుణ మొత్తం: రూ. 25,00,000/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 22,28,060.76/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల అరవై మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | తెలంగాణ రాష్ట్రం 500030, కె వి రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మండలం, కిస్మత్‌పూర్ జిపి క్రింద దర్గా ఖలీ గ్రామం ఇం.నెం. 7-35 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) తూర్పు: ఇంటి నెం. 7-34, పశ్చిమం: ఇంటి నం. 7-36, ఉత్తరం: ఇంటి నం. 7-44, దక్షిణం: రోడ్డు. |
| 16 | రుణగ్రహీత(లు) పేరు: 1) శ్రేయాన్స్ మటన్ అండ్ చికెన్ సెంటర్ (రుణగ్రహీత) 2) మొగిలి చినరాజయ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) మొగిలి లత (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 27/05/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBWAR-LOAN000005010007 రుణ మొత్తం: రూ.15,45,588.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 1577512.44/- (రూపాయలు పదిహేను లక్షలు డెబ్బై ఏడు వేల ఐదు వందల పన్నెండు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రేషన్ ములుగు వారి కార్యాలయ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కర్నపల్లి ఘన్‌పూర్ ములుగు మండలం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న ఇం.నెం. 5-144 గల 637.33 చ.అ.ల ఎసిసి రూఫ్ ప్లింత్ ఏరియా కట్టుబడి ప్రదేశముతో 348.05 చ.మీ.లకు సమానమైన 416.28 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: గడ్డం రాజశేఖర్ ఇల్లు, పడమర: దేవనూర్ శంకరయ్య యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ముస్కుల రాజిరెడ్డి యొక్క ఖాళీప్రదేశం, దక్షిణం: జిపి రోడ్డు. |
| 17 | రుణగ్రహీత(లు) పేరు: 1) శ్రీనివాస గార్మెంట్స్ (రుణగ్రహీత) 2) జెల్లా శ్రీనివాసులు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) జెల్లా కృష్ణవేణి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 23/03/2023 రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005008530 రుణ మొత్తం: రూ.20,69,395.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 2,105,667.69/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఐదు వేల ఆరు వందల అరవై ఏడు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | తెలంగాణ, మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, కండ్లకోయ గ్రామం వద్ద ఉన్న గ్రామకంఠం ఏరియాలోని 750.00 చ.అ.ల (గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తులు) ప్లింత్ ఏరియాతో 40 చదరపు గజాలు లేదా 33.44 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి నెం. 1-92 పిటిఐఎన్ 1230200195 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: ఆంజనేయులు ఇల్లు, పశ్చిమం: 60 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ ప్లేస్. |
| 18 | రుణగ్రహీత(లు) పేరు: 1) ఫ్యాషన్ జోన్ (రుణగ్రహీత) 2) దేశం మల్లేష్ గౌడ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) డి వినయ శ్రీ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 17/02/2022 & 19/04/2023 రుణ ఖాతా సంఖ్య: - CFSLHYD-LOAN000005001818 & USFBHYD-LOAN000005009279 రుణ మొత్తం: రూ. 30,00,000.00/- & రూ. 20,73,704.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 09/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 47,73,000.08/- (రూపాయలు నలభై ఏడు లక్షలు డెబ్బై మూడు వేలు మరియు ఎనిమిది పైసలు మాత్రమే) (09/01/2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ మరియు మండలం వద్ద ఉన్న 140 చ.గ.ల విస్తీర్ణము గల భూమి, ఇం.నెం. 8-88కు అనుకొని ఉన్న గ్రామకంఠం బ్లాక్ నెం.8లోని ఖాళీ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు (సాంకేతిక మూల్యాంకన నివేదిక ప్రకారం): ఉత్తరం: డి. ఇందిరా యొక్క ఖాళీ ప్లాట్, దక్షిణం: రోడ్డు, తూర్పు: జిపి రోడ్డు, పశ్చిమం: 2 అడుగుల వెడల్పు రోడ్డు. |
| 19 | రుణగ్రహీత(లు) పేరు: 1) ప్రవంతి డైరీ ఫార్మ్స్ (రుణగ్రహీత) 2) ప్రవీణ్ తిరుమల్ రెడ్డి (సహ-రుణగ్రహీత) 3) పుడోట ప్రవంతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 10-05-2022, 12-12-2022 & 28-09-2023. రుణ ఖాతా సంఖ్య: - USFBWAR-LOAN000005002916, USFBWARLOAN000005006367 & USFBHYDLOAN000005012424 రుణం మొత్తం: రూ. 50,80,423.00/-, రూ. 30,59,329.00/- & రూ. 51,14,219.00/- ఎన్‌పిఎ తేదీ: 02/01/2025 డిమాండ్ నోటీసు తేదీ: 21/01/2025 డిమాండ్ నోటీసు మొత్తం: 21/01/2025 నాటికి రూ. 1,30,65,480.70/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు అరవై ఐదు వేల నాలుగు వందల ఎనభై మరియు డెబ్బై పైసలు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | ఆస్తి నం. 1: శ్రీ/శ్రీమతి/మెస్సర్స్ పుడోట ప్రవంతికి చెంది ఉండి మరియు యజమానింపబడుతున్న తెలంగాణ 506330, వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, మరియాపురం గ్రామం, దోకల్ హవేలీ రెవెన్యూ, సర్వే నెం. 4641ఎ/12 (కొత్తది) 4541ఎ (పాతది) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు:- ఉత్తరం: తుమ్మ జోగి రెడ్డి భూమి, దక్షిణం: రోడ్, తూర్పు: చర్చి యొక్క వ్యవసాయం భూమి, పడమర: రోడ్డు. ఆస్తి నెం.2 వరంగల్ రూరల్, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో మరియాపురం గ్రామ పంచాయతీ రోడ్డు పరిధిలోని వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, ఊకల్ రెవెన్యూ గ్రామం హవేలీ వద్ద ఉన్న 791.70 చ.అ.ల ప్లింత్ ఏరియా మంగళూర్ టైల్స్, 347.33 చ.గ.లు (లేదా) 250.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 464లోని ఇంటి నెం. 1-402 గల ఖాళీ ప్రదేశముతో మంగళూర్ టైల్స్‌తో గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: తిరుమలరెడ్డి శౌరీలమ్మ ఇల్లు, పశ్చిమం: తిరుమలరెడ్డి మర్రెడ్డి ఇల్లు, ఉత్తరం: తిరుమలరెడ్డి మర్రెడ్డి యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: అల్లం స్లీవమ్మ యొక్క ఓపెన్ ప్లేస్. ఆస్తి నెం.3 రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికారా పరిధిలోని వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మరియాపురం గ్రామ పంచాయతీ బోర్డు, ఊకల్ హవేలీ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న జిపి ఇం.నెం. 1-40 మరియు 1-4ఎ గలఖాళీ ప్రదేశముతో ఆర్ సి సి ఇల్లు యావదాస్తి. విస్తీర్ణం: 241-11 చదరపు గజాలు, జోర్! 201-50 50, మీటర్లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 167-50 చదరపు అడుగులు, ఆర్.సి.సి. మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా: 667-50 చదరపు అడుగులు. తనఖా ప్రకారం సరిహద్దులు: తూర్పు: తిరుమలరెడ్డి ఫ్రాన్సిస్ రెడ్డి ఇల్లు, పడమర: 2400 వెడల్పు రోడ్, ఉత్తరం: తిరుమలరెడ్డి మర్రెడ్డి ఇల్లు, దక్షిణం: ఎ.స్లీవమ్మ ఇల్లు. |

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువసంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: తెలంగాణ
తేది: 23.01.2025
సం/-
(అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# నేరం రుజువు.. ప్రశాంత్ అరెస్టు

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్):** కందుల ప్రశాంత్ అనే వ్యక్తి దుర్గం వెంకటేశ్వర్లు లాప్టాప్, ఫోన్ తీసుకొని కులం పేరుతో దూషించాడని విచారణలో తేలడంతో అరెస్టు చేశామని మంచిర్యాల ఎసిపి బుధవారం ఒక ప్రకటన తెలిపారు. వారం రోజుల క్రితం తీగల్ పహాడ్ కు చెందిన వెంకటేశ్వర్లు ఇంటి పక్కన గల తాళ్ళపల్లి శ్రావణి సాఫ్ట్ వేర్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ గురించి అతని లాప్ టాప్ తీసుకొని ఆమె పని పూర్తి చేసుకొని తిరిగి అతనికి ఇచ్చింది. ఈ నెల 18న దుర్గం వెంకటే శ్వర్లు తన ఇంటి యందు తన మిత్రులు అయిన 1. సజ్జనపు రాకేష్ 2. బోడకుంట సాయి కిరణ్ 3.రంగ వంశీకృష్ణ లతో కలిసి ఉండ గా, కందుల ప్రశాంత్ ఇంట్లోకి అక్రమంగా చొరబడ్డాడు. కులం పేరుతో తిడుతూ నీ లాప్ టాప్ మరియు మొబైల్ ఫోన్‌లల్లో శ్రావణి యొక్క జీ మెయిల్ ఐడీ లాగిన్ అయి ఉన్నది అందుకే ఆమెకు జాబ్ రాలేదని దానికి కారణం నువ్వే అని అన్నాడు. అంతేకాక లాప్ టాప్, మొబైల్ ఫోన్ తీసుకుని కులం పేరుతో దూషిస్తూ బెదిరిస్తూ వెళ్లి పోయి నాడు. దీంతో బాధితుడు దుర్గం వెంకటేశ్వర్లు ఈ నెల 20న నస్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై సుగుణా కర్ కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా మంచిర్యాల ఏసీపీ సాక్షులను విచారించగా కందుల ప్రశాంత్ నేరం చేశాడని రుజువు అయింది. దీంతో అతన్ని అరెస్ట్ చేసి కోర్టు కి తరలించామని ఎసిపి పేర్కొన్నారు.



# ట్రంపరితనంతో.. లాభమెంత..నష్టమెంత?

ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామంది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండిరది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్–1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి– పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది.కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్– ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ– జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బల్లెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి. అవి మనకు ఉపయోగమా కాదా అన్నది ముఖ్యం కాదు. అక్కడి చట్టాలు, పరిస్థితులకు అనుగుణంగా మనం నడుచుకోగలమా లేదా అన్నదే ముఖ్యం.

# హెచ్1బీ వీసాల విస్తరణపై భిన్నాభిప్రాయాలు



### చట్టబద్ధమైన వలసలకు మస్క్, వివేక్ రామస్వామి మద్దతు వ్యతిరేకిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత నిక్కీ హేలీ

వాషింగ్టన్ :

హెచ్1బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు. అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు అమెరికాకు వచ్చేందుకు హెచ్1బీ వీసా ఉపయోగ పడుతోందని ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్కీ హేలీ భిన్నమైన వాదనను వినిపించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన సమయంలో నిరుద్యోగిత రేటు 11 శాతం నుంచి 4 శాతానికి పడిపోయింది. విదేశీ ఉద్యోగులను కాకుండా పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది. కొత్త ఉద్యోగాల కోసం ప్రజలకు శిక్షణ ఇవ్వడం వల్ల వారు ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్స్ తయారీలో రాణిస్తున్నారు. సాంకేతిక రంగాన్ని బలోపేతం చేయాలని భావిస్తే ముందు విద్యారంగంపై దృష్టిసారించాలి.

**అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు'** అని స్పష్టంగా తన అభిప్రాయాన్ని వినిపించారు.ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలిగ్గా నియమించుకొనేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గం పలు నిబంధనల్లో మార్పులు చేసింది. దీంతోపాటు సులువుగా ఎఫ్–1 విద్యార్థి వీసాలను హెచ్–1బీ వీసాలుగా మార్చుకొనే అవకాశం కల్పించింది. ఇది లక్షల మంది భారతీయ వృత్తి నిపుణులకు ప్రయోజనం కల్పించనుంది. ఈ వీసా నాన్ ఇమిగ్రెంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీని సాయంతో నియమించుకుంటున్నాయి.

# దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్

### తెలంగాణ మీన్స్ బిజినెస్ అనే థీమ్‌తో ఏర్పాటు

దావోస్ :

ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఈసారి తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతానికి భిన్నంగా ఈసారి ఇండియన్ గ్యాలరీలోనే అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' అనే థీమ్‌తో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, నిపుణులను ఆకట్టుకుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అందుబాటులో ఉన్న నైపుణ్య వనరులు, తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటిచెప్పేలా ఈ పెవిలియన్‌ను అందంగా తీర్చిదిద్దారు. తెలంగాణలో నైపుణ్యాలకు కొదవ లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఇచ్చిన ప్రాధాన్యాన్ని చాటుకుంది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో దేశంలోనే మొట్ట మొదటగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 18 రంగాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన ప్రపంచ స్థాయి నైపుణ్యాలపై యువతకు శిక్షణను అందిస్తోంది. వీటితో పాటు ఐఎస్బీ, ఐఐటీ, నల్సార్ లాంటి ప్రముఖ విద్యా సంస్థలను ఈ జాబితాలో ప్రస్తావించారు.అభివృద్ధి నినాదాలతో తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ప్రదర్శించారు. దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ నగరానికి ఉన్న ప్రత్యేకతలు, ఆకర్షణలను కళ్లకు కట్టించేలా బ్యాక్ గ్రౌండ్ వాల్ పోస్టర్లను అమర్చారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల సమాచారాన్ని ఈ పెవిలియన్‌లో పొందుపరిచారు. దేశంలోనే మూడో అతి పెద్ద మెట్రో నెట్ వర్క్, ఎయిర్ పోర్ట్ వరకు మెట్రో విస్తరణ, దేశ విదేశీ ప్రయాణీకులకు అనువైన అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు కొత్తగా తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డుతో మెరుగైన రవాణా సదుపాయాలను ఇందులో ప్రస్తావించారు. తెలంగాణలో పెట్టుబడులకు ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల విధానాలను ఇందులో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన చిన్న, మధ్యతరహా పరిశ్రమల విధానంతో పాటు, ఎలక్ట్రిక్ర్ వెహికల్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఇంధన రంగాల అభివృద్ధికి ప్రోత్సహకాలతో పాటు పరిశ్రమలకు అవసరమైన అనుమతులకు సులభమైన సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ఇందులో ప్రస్తావించారు. దేశంలోనే ఉన్నత జీవన ప్రమాణాలు అందుబాటులో ఉన్న అత్యంత నివాసయోగ్యమైన నగరం హైదరాబాద్. చారిత్రకంగా సాంస్కృతికంగా వారసత్వంగా హైదరాబాద్ సిటీకి ప్రాధాన్యతలు, ఇక్కడి కళా సంపదను ప్రచారం చేయటంతో పాటు గ్రేటర్ సిటీ అభివృద్ధికి ఉన్న భవిష్యత్తు లక్ష్యాలను ఇందులో విశ్లేషించారు. భద్రతతో పాటు తక్కువ జీవన వ్యయం ఉన్న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ పెట్టుబడులకు గమ్య స్థానంగా నిలిచింది. హైదరాబాద్ నగరం ఏర్పడినప్పటి నుంచి ఎదిగిన తీరును చార్మినార్‌తో పాటు సికింద్రాబాద్ క్లాక్ టవర్, హైటెక్ సిటీ.. అధునాతన ఫ్యూచర్ సిటీ నమూనాను తలపించే వాల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యానికి అనుగుణంగా ఫ్యూచర్ సిటీ 14 వేల ఎకరాల్లో విస్తరిస్తుందని, అందులో 6000 ఎకరాల్లో అటవీ పరిరక్షణ ఎకో జోన్ ఉంటుందని.. ఇది దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని భవిష్యత్తు విజన్‌ను ఇందులో పొందుపరిచారు. ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ టూరిజం, మరియు ఎకో–టూరిజం వంటి ప్రత్యేక జోన్లతో 'వర్క్, లైవ్, లెర్న్, ప్లే' కాన్సెప్ట్ పై ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.







# ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి

### 70 ఎకరాల్లో అడవి సృష్టించి.. జీవరాశులకు ఆవాసం.. గవర్నర్ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన దుశ్చర్ల సత్యనారాయణ

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురానికి చెందిన దుశ్చర్ల సత్యనారాయణకు ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి. బ్యాంక్‌లో వివిధ హోదాల్లో పనిచేసిన దుశ్చర్ల సత్యనారాయణ.. ప్రకృతిపై ఉన్న ప్రేమతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యపై జల సాధన పేరుతో ఉద్యమించిన దుశ్చర్ల సత్యనారాయణ.. వారసత్వంగా తనకు వచ్చిన 70 ఎకరాల భూమిని ఆరు దశాబ్దాలు శ్రమించి అడవిని సృష్టించాడు. మూగ జీవాలకు ఆవాసంగా.. జీవరాశులకు ఆహారం, నీళ్లు అందించేలా అడవిగా మార్చాడు. ఐదెకరాల్లో పక్షులు, జంతువులకు ఉపయోగపడే పంటలను సాగుచేశారు. భూగర్భ జలాల పెంపు, జంతువులు, పక్షుల తాగునీటికి 7 ప్రాంతాల్లో కుంటలు తవ్వించారు. కొన్ని చోట్ల బోర్లు వేయించారు. అడవిల్లో మాదిరిగా ఉండే పలు రకాల పక్షులు, జంతువులకు ఆవాసంగా ఈ అడవిని మార్చి జీవ వైవిధ్యానికి జీవం పోస్తూ పర్యావరణ వేత్తగా అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రకృతిని కాపాడుతూ 70 ఎకరాల్లో అడవిని సృష్టించిన పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణకు అనేక అవార్డులు వరించాయి. ఢల్లీలోని ప్రతిష్టాత్మకమైన ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో నాలుగో నది ఉత్సవంలో పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణపై ''ఇండియాస్ గ్రీన్‌హార్ట్ దుశర్ల సత్యనారాయణ'' అనే డాక్యుమెంటరీ ప్రదర్శించారు. తాజాగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురిని రాజ్‌భవన్ వర్గాలు ఎంపిక చేశాయి. వారిలో సత్యనారాయణ ఒకరు. ఈ నెల 26న రాజ్‌భవన్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవనంలో దుశర్ల సత్యనారాయణకు తెలంగాణ గవర్నర్–2024 అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌తో పాటు రూ.2లక్షల నగదును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అందజేస్తారు. ఈ సందర్భంగా దుశ్చర్ల సత్య నారాయణ మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపికతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఇందులో పౌరసత్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడిరచారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు.

# నిర్లక్ష్యం నీడలో జిల్లెడు చెట్లు..!

- కంప్లీట్ కాని స్కూల్, హాస్టల్ భవన నిర్మాణాలు
- కలగానే పేదంటి బిడ్డలకు కార్పొరేట్ విద్య
- అధికారుల అలసత్వం.. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- ఎనిమిదేండ్లుగా విద్యార్థుల ఎదురు చూపులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

**అసంపూర్తి భవనాల్లో పిచ్చి మొక్కలు మొలుస్తున్నా కనీసం అటువైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం విద్యా వ్యవస్థపై వారి అలసత్వానికి అద్దం పడుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపహాడ్ మోడల్ స్కూల్, బాలికలకు వసతి కల్పించేందుకు ఎనిమిదేండ్ల క్రితం ప్రభుత్వం మంజూరీ చేసిన భవన నిర్మాణాలు ఇప్పటి వరకు పూర్తి కాకపోవడం విశేషం.**

### రూ.1.28కోట్లతో మోడల్ స్కూల్ హస్టల్ బిల్డింగ్....

గత ప్రభుత్వం రాజీవ్ విద్యా మిషన్ అభియాన్ ద్వారా మోడల్ స్కూల్ హస్టల్ భవన నిర్మాణం కోసం రూ.1.28కోట్ల నిధులు మంజూరీ చేసింది. వసతి గృహంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి చదువుకునే వంద మంది విద్యార్థినులకు వసతులు కల్పించేలా భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2016లో అప్పటి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అయితే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి స్లాబ్ కంప్లీట్ చేసి మధ్యలోనే వదిలేశాడు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఎనిమిదేండ్లుగా పనులు పూర్తి కాకపోవటంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అసంపూర్తిగానే తరగతి గదుల నిర్మాణం...

2012–13 విద్యా సంవత్సరంలో నిర్మించిన మోడల్ స్కూల్ భవన నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఆనాడు స్కూల్ను పూర్తి స్థాయి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా కాంట్రాక్టర్ ఎనిమిది గదులను నిర్మించకుండానే అసంపూర్తిగా వదిలేశాడు. గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో ల్యాబ్, ఆఫీస్ రూం, లైబ్రరి రూంలలో క్లాసులు నిర్వహిస్తున్నారు. 6నుంచి 12వరకు ఉన్న ఈ పాఠశాలలో 423మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గదుల కొరత ఉండటంతో ప్రాక్టికల్స్ పూర్తిగా జరుగడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతూ చదువుకోవాల్సి వస్తుందని, ల్యాబ్, లైబ్రరీలు లేక చదువులో వెనుకబడి పోతున్నామంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అందని ద్రాక్షగానే కార్పోరేట్ విద్య...

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తామనే ప్రభుత్వ లక్ష్యంగా అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది.

ప్రభుత్వం మంచి లక్ష్యంతో ముందుకు పోతున్నా అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతోంది. కోట్లాది రూపాయలు వెచ్చించి మోడల్ స్కూల్స్, హస్టల్లు ఏర్పాటు చేస్తే కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో జరిగిన ఈ వ్యవహారంపై ప్రస్తుతం ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తే విద్యార్థుల కష్టాలు, ఇబ్బందులు తీరుతాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.





### విద్యార్థులకు దూరభారం....

హస్టల్ బిల్డింగ్ పూర్తయితే అనేక మంది పేద విద్యార్థులకు దూరభారం తగ్గుతుంది. బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇక్కడ చదువుకునే విద్యార్థులకు అదనపు బారం మీదపడుతోంది. ఈ వసతి గృహంలో 15కిలోమీటర్ల దూరంలో గల వంద మంది విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారు. వారికి భోజన వసతితో పాటు ఇతర వసతులు ప్రభుత్వం ద్వారా సమకూర్చుతారు. వసతి గృహ భవనం పూర్తికాక పోవడంతో వీరంత ప్రతిరోజు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసుకుని వసతిగృహం నుంచి పాఠశాలకు వెళ్తుంటారు. నెలకు ఒక్కొక్కరు ఆటో, జీపు, టాటా ఏసీలకు సుమారు వెయ్యి రూపాయల నుంచి పదిహేను వందల వరకు చెల్లిస్తుంటారు. దీంతో తమపై అదనపు భారం పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని హస్టల్ భవనం పూర్తి చేసి వసతులు కల్పిస్తే భారం తగ్గుతుందని విద్యార్థులు కోరుతున్నారు.

### విద్యార్థులకు సరిపడా గదులు లేక....

**భూక్య రవి ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, దొబ్బలపాడు జయశంకర్ భూపాలపల్లి**



దొబ్బలపాడు మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 423మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇంత మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులులేవు. కాలేజ్ బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్లో అసంపూర్తిగా నిర్మాణం చేశారు. క్లాస్ రూం సరిపడా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు విద్యతో పాటు దూరభారం కూడ తగ్గుతుంది. అధికారులు, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక శ్రద్ద తీసుకుని భవన నిర్మాణాలను పూర్తి చేయాలి.

నినాదం
గురువారం, తెలంగాణ
23 జనవరి 2025
www.ninadam.co.in

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల అభివృద్ధి

- ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జనవరి 22(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదల అభివృద్ధి జరుగుతుందని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభ బుధవారం నల్లబెల్లి మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగింది.ఈ నాలుగు పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ గ్రామ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే దొంతి ప్రసంగిస్తూ ఇండ్లు,రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారనీ మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా సాగు చేసే భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు.మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా కోనసాగుతాయనీ,ఈ జనవరి 26 న కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్ ముందు మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 లకే ఇస్తున్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని
- భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు



**భూపాలపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ, డీఎస్పీ సంపత్ రావులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాటారం రోడ్డులోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం పాటించారు. ఈ సందర్భంగా ఆర్టీవో, డిఎస్పీలు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్ష యాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని, మర్డర్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రాణాల కంటే ముఖ్యమయినది ఏది లేదని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంధాని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏఎంవిఐ సు%శీ%దర్ లాల్, శ్రీనివాస్, ట్రైనీ ఎస్సై గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాభాసాగా గ్రామసభ..

- ఆరు గ్యారెంటీలపై నిలదీసిన గ్రామస్తులు



**మహాముత్తారం, జనవరి 22(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల్లో లబ్దిదారుల ఎంపికపై నిర్వహిస్తున్న గ్రామసభలు రసాబాసాగా మారుతున్నాయి. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్తులు అధికారులను నిలదీశారు.. అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస పార్టీ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక మార్లు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నామని, అయినా తమకు ఎందుకు మంజూరీ కావడం లేదంటూ అధికారులను ప్రశ్నించారు. జాబితాలో అనర్హుల పేర్లు ఎలా వచ్చాయని అధికారులపై మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఒకవైపు గ్రామసభ జరుగుతుండగా అధికారులను ప్రజలు నిలదీస్తున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని గ్రామసభ సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు.

**వేదికపై మాజీ జెడ్పీటీసీ కూర్చోవడంపై అభ్యంతరం...**

ప్రభుత్వ పథకాలపై మహాముత్తారంలో ఏర్పాటు చేసిన గ్రామసభ వేదికపై మాజీజెడ్పీటీసీ సభ్యురాలు లింగమల్ల శారద కూర్చోవడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. గ్రామసభ వేదికపై ప్రభుత్వ అధికారులు మాత్రమే ఉండాలని, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసిని ఎలా ఆహ్వానించారంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామసభ అనంతరం బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మార్క రాముగౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీపతి సురేష్ గౌడ్ నాయకులు పెరటి సతీష్ రెడ్డి, ముక్కెర రాంబాబు, పూనేం రాంబాబు, బాదావత్ సారయ్యలు మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక అధికారులు హాజరై గ్రామ సభను నిర్వహించాలని, కానీ వేదికపై కాంగ్రెస్ నాయకులకు ఎలా అవకాశం ఇచ్చారనిప్రశ్నించారు. పథకాల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకే పథకాలు అమలుకుగ్రామసభలు ఏర్పాటుచేశారని వారు ఆరోపించారు. ఎంతో మంది అర్హులైన నిరుపేదలుఉన్నా సంక్షేమ పథకాలకు అనర్హుల పేర్లు జాబితాలో ఎలా చేర్చారని వారు ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లోనే గ్రామసభలు నిర్వహిస్తూ లబ్దిదారుల ఎంపిక చేయడం అన్యాయమని వారు స్పష్టం చేశారు. ఈవిషయంపై జిల్లాకలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామ సభ నిర్వహణపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# అభివృద్ధి పథకాలను నిజమైన అర్హులందరికీ అందాలి

- జిల్లాలో ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే ఈ గ్రామ సభలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలోని మైలారం, గాంధీనగర్, రేగొండ మండలంలోని పోచంపల్లి, చిట్యాల మండలంలోని తిర్మలాపూర్, మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల, టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామ సభలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదని, సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు.

**అంకుషాపూర్‌లో జిల్లాస్థాయి క్రికెట్ విజేతలకు బహుమతుల పంపిణీ...**

మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. కాగా, ఈరోజు గ్రామంలో విజేతలకు బహుమతుల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, బహుమతులను అందజేశారు.

# ఆలయ నిర్మాత విశిష్టత తెలుసుకున్న అసిస్టెంట్ కమిషనర్



**కోదాడ/అనంతగిరి, జనవరి 22 (నినాదం న్యూస్):** అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప దేవాలయాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కే, భాస్కర్ బుధవారం సందర్శించారు. ఆలయ నిర్మాణ విశిష్టత నీ అడిగి తెలుసుకొన్నారు, శాఖ పరిధిలోని శ్రీ రఘునాథ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలను సైతం సందర్శించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, దేవాలయ చైర్మన్ తీగల నరసింహారావు,మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి తుమ్మల వెంకటాచలపతి, నాగెళ్ల శంబిరెడ్డి, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఆయా ఆలయాల అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సభలకు మెజారిటీ స్థాయిలో నిరసనలు

- మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, జనవరి 22(నినాదం న్యూస్):** నియోజకవర్గ పరిధిలో జరిగిన గ్రామసభలలో మేజారిటి స్థాయిలో ప్రజలు స్వచ్ఛందం గా నిరసనలు తెలుపుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.నల్లబెల్లి లోని తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు.నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ సభకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎందుకు వచ్చారన్నారు.నా రాజకీయ జీవితంలో మొదటిసారిగా చూస్తున్న నా స్వగ్రామంలో దుకాణాలు షాపులు బంద్ చేసి వందలాదిమంది పోలీసుల మధ్య గ్రామ సభ నిర్వహించడమన్నారు.గత దసర లో కాంగ్రెస్ నాయకులు గొడవలు సృష్టించడం చూశామని పేర్కొన్నారు.చెన్నారావుపేట మండలం అమీనాబాద్ లో పత్తినా యాక్ తండాలో జరిగిన గ్రామ సభలో కూడా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రజాస్వామ్య నికి విరుద్ధంగా పనిచేశారని ఆరోపించారు. నిన్న మండల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు కూడా శాంతి భద్రతల కు ఆటంకం కలిగించే కుట్ర కు పాల్పడ్డారన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుగా మేలుకొని పోలీసులకు ఫిర్యాదు చేశామని వివరించారు.గ్రామ సభలో ప్రజలు, మీడియా ప్రతినిధుల పట్ల ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు కరెక్ట్ కాదన్నారు. గ్రామ సభ కు మండలంలో పోలీసుల నిర్బంధం లో కర్ఫ్యూ వాతావరణం కలిగించి గ్రామ సభ నిర్వహించారన్నారు.గ్రామ సభలలో ప్రజలు పాల్గొనడం ప్రశ్నించడం వారి హక్కు దానిని పోలీసులతో అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల ముందు మీరు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారమే మీ హామీలను ప్రజలు అడుగుతున్నారని తెలిపారు.100 రోజులలోనే 6 గ్యారంటీలు 420 హామీలు పూర్తి చేస్తామని చెప్పారు కదా 400 రోజులైనా ఎందుకు జరగడంలేదని పెద్ది ప్రశ్నించారు.ఎమ్మెల్యే ఎక్కడ పర్యటించినా చుట్టు పోలీసులే ఉన్నారని,సామాన్యులకు ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదా..అని ప్రశ్నించారు.లాభం వచ్చే పనులను మళ్ళీ టెండర్లు వేశారు, లాభం రాని పనులను రద్దు చేశారు. లాభ మీకు కష్టం నాది అని పేర్కొన్నారు.మీ ఆలోచన ల ఫలితం గా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఇరవై ఎండ్లు వెనక్కి వెళుతుందన్నారు.

**పోలీస్ వారికి మరో హెచ్చరిక**

నాజోలికి వస్తే రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే పెద్ది హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు పిఎసిఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీలు మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో పేరులేకుంటే దరఖాస్తు చేసుకోవాలి...

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకుంటే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాటారం మండలం కొత్తపల్లి, ధన్వాడలో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. రేషన్ కార్డు కోసం వచ్చిన ఓ మహిళను పిలిచి సమస్యనుతెలుసుకుని దరఖాస్తు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు ప్రక్రియ నిరంతరం ఉంటుందని, పేర్లు లేని ప్రజలు దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరి నుండి నాలుగు పథకాలకు దరఖాస్తులు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంత మంది లబ్దిదారులు తమ పేర్లు అధికారులు చదివి వినిపించిన జాబితాలో రాలేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామసభలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రైతుభ రోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామాలలో గ్రామసభలలో కేవలం దరఖాస్తుదారుల జాబితా మాత్రమే చదవడం జరుగుతుందని దరఖాస్తుదారుల జాబితాలో కొన్ని చోట్ల పేర్లు నమోదు కాలేదని దృష్టికి తేగా గ్రామసభలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులు అధికారులు ఆన్లైన్ లో నమోదు చేసి క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల విచారణ జరిపి అర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24 వరకు గ్రామసభలు కొనసాగనున్నాయని, పలుచోట్ల గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో సొంత ఇల్లు ఉన్న వారిని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని చేర్చారంటూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని అలాంటి వారి పేర్లను గుర్తించి వెంటనే అధికారులు తొలగిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ నరేష్, తహసిల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా సంక్షేమ అధికారి కే.శిరీష



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన పొంది, ఇతరుల వలే సాదారణ జీవనం గడపడానికి వివిధ రంగాల ద్వారా జీవనోపాది పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉపాధి, పునరావాస పథకం ప్రవేశ పెట్టబడిందని జిల్లా సంక్షేమ అధికారి కే శిరీష తెలిపారు. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూపాయలు రూ.50వేలు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిమునకు ఈ పథకం కింద జిల్లాకు 08 యూనిట్ల ద్వారా రూ.4 లక్షల సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరంనకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతుందని, అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తు చేసుకునే దివ్యాంగులు www.tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ఈ నెల 23-5 నుండి అందుబాటులోకి వస్తుందని, ఫిబ్రవరి 02లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కనీస దివ్యంగత్వం 40% శాతం పైన ఉన్నవారు. 21 నుండి 55 సంవత్సరాల వయస్సులోబడి ఉండి, ఆదాయ పరిమితి 1.5 లక్షలకు గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షలు పట్టణ ప్రాంతాలలో ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు.

# అర్హులకు అన్యాయం జరగదు..

- మండల ప్రజలకు ముసుకు శ్రీనివాస్ రెడ్డి భరోసా



**కోదాడ,జనవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు ,రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ, వార్డు సభలో అధికారులకు సహకరిస్తూ దరఖాస్తులు చేసుకోవాలని అనంతగిరి మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ, అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ లిస్టు ఫైనల్ కాదని లిస్టులో పేరు లేని అర్హులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆందోళన చెందాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఆయన తెలిపారు.కావాలని కొంతమంది ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నిజమైన అర్హులను ప్రభుత్వం గుర్తించి తప్పకుండా వారికి న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఒక నియోజకవర్గానికి మొదటి విడత 3 వేల ఇండ్లను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందేనని అందులో భాగంగా ప్రతి గ్రామం నుండి మొదటి విడుదల 10 నుండి 20 వరకు ఇండ్లను మంజూరు చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజా పాలనలో అవినీతికి ఆస్కారం ఉండదని అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు న్యాయం చేస్తారని ఎక్కడైనా అన్యాయం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ నేతలు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులకు అండగా ఉండి వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు తావు లేదని ఎవరిని నమ్మి మోసపోవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లక్ష్యమని ఆయన తెలిపారు. మంగళవారం మొదలైన గ్రామ వార్డు సభల్లో అక్కడక్కడ చిన్నచిన్న గందరగోళాలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# ఎంజెఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి

- ఎంజెఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ,జనవరి 22 (నినాదం న్యూస్):** ఎంజే ఎఫ్ బలోపేతానికి మాదిగ జర్నలిస్టుల కృషి చేయాలని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు.కోదాడ నియోజకవర్గ ఎంజెఎఫ్ నూతన కమిటీ ఎన్నిక పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు అధ్యక్షతన ఎం జె ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాదిగ జర్నలిస్టులపై దాడులకు దిగిన కులం పేరుతో దూషించిన అందరం ఒకే కలిసికట్టుగా న్యాయం జరిగే వరకు పోరాడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో తప్పనిసరిగా మాదిగ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన అధ్యక్షునిగా చెరుకుపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్, మాతంగి సురేష్, ప్రధాన కార్యదర్శి తమలపాకుల లక్ష్మీనారాయణ , కోశాధికారిగా మందుల రాంబాబు, సహాయ కార్యదర్శిగా ,కుడుముల శివ, ఎంజెఎఫ్ కోదాడ ప్రచార కమిటీ కార్యదర్శి ఏపూరి సునీల్ రత్నాకర్ ,ఉపాధ్యక్షులుగా కలకొండ బుచ్చి రాములు కార్యదర్శిగా నేలమర్రి శ్రీకాంత్ గౌరవ సలహాదారులుగా బంక వెంకటరత్నం ,తోళ్ల గురునాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కమిటీకి రాష్ట్ర నాయకులు పడిశాల రఘు నియామక పత్రాలను అందజేశారు అనంతరం నూతన కమిటీని పూలమాల సాలువులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆళ్ళూరు చరణ్ , సుజన్ సుజిత్,సన్నీ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమఫలాలు అందుతాయి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను అమలు చేయనుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలుకు అన్ని చర్యలు తీసుకుందన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాల కొరకు రాష్ట్రంలో అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి అర్హులు ఎవరు అనే అంశంపై పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న వారు ఎవరూ ఆందోళనకు గురి కావద్దని, అవసరమైతే మళ్లీ దరఖాస్తు అందజేయాలన్నారు. నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటుందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం కుటుంబ పాలన చేసిందని, ఈ పథకాల అమలుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని, అర్హులైన లబ్దిదారులకు పార్టీలకు అతీతంగా పథకాలను అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో పంచాయతీ సెక్రెటరీ మృతి

- కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**భూపాలపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** మంగళవారం రాత్రి రేగొండ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన గంగుల చంద్రారెడ్డి (నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి) మృతి చెందారు. కాగా బుధవారం వారి స్వగ్రామం తిరుమలగిరిలో జరిగిన చంద్రారెడ్డి అంత్యక్రియల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు.

# అర్హులైన చివరి లబ్ధిదారు వరకు సంక్షేమ పథకాలు వర్తింపు

- రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది
- ప్రాథమిక జాబితాలో పేర్లు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలి
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, జనవరి 22( నినాదం న్యూస్): అర్హులైన చివరి లబ్ధిదారువరకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో రూ. 20.4 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, పైనంపల్లి గ్రామంలో 20 లక్షలతో, అప్పల నరసింహాపురంలో 30 లక్షలతో, కట్టుకాచారంలో 20 లక్షలతో నిర్మించిన రోడ్లకు ప్రారంభోత్సవాలు చేసారు. కోర్లగూడెంలో 15 లక్షలతో, కోనాయి గూడెంలో 20 లక్షలతో, కొంగర గ్రామంలో 15 లక్షలతో, బుద్దారం గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో చేసుకున్న శంకుస్థాపనలతో కలిపి సిసి రోడ్ల పనులు పూర్తయ్యాయని, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించుకున్నా మని, ఇంకా ఒకటి, రెండు రోడ్లు ఉన్నా మంజూరు చేసుకొని పూర్తి చేసుకుందామని అన్నారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి గ్రామసభ కూడా జరిగిందని, పేర్లు రాని వాళ్ళు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి, మంగళవారం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులు ఉన్నా ప్రభుత్వం పథకాలు అందిస్తుందని అన్నారు. గ్రామ సభలను కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలను భయాందోళనకు గురి చేసేందుకు, దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మేలు చేయాలని చిత్తశుద్ధి ఉందని, ఎవరి మాటలు నమ్మవద్దని అన్నారు. పేద ప్రజలందరికీ పథకాలు అందుతాయని, ఎవరైనా పేదలు దరఖాస్తు చేసుకోకపోతే గ్రామ సభలు, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు అందించాలని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి అందిస్తున్నామని, తరువాత దశలలో భూమి లేని అర్హులకు ఇండ్లు మంజూరు చేసి అందిస్తామని అన్నారు. కోర్లగూడెం గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్డు వేసుకున్నామని, జరిగబోయే గ్రామసభ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు ప్రాథమిక జాబితా అందిస్తారని, ఎవరైనా అర్హుల పేర్లు లేని పక్షంలో దరఖాస్తులు అందిస్తే తప్పనిసరిగా విచారించి అందజేస్తామని అన్నారు. 4 పథకాలకు సంబంధించి అధికారులు అందించే ప్రాథమిక జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే లిఖితపూర్వకంగా సమాచారం అందిస్తే విచారించి తొలగించడం జరుగుతుందని అన్నారు. అప్పల నర్సింహాపురం గ్రామంలో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మించి ప్రారంభించు కున్నామని, గ్రామంలో రాబోయే వర్షా కాలం లోపు పెండింగ్ రోడ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమం దిశగా రెండు లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల రూపాయల రైతు భరోసా, భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేల ఆర్థిక సహాయం, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఈ హేమలత, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర రావు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు వాణిశ్రీ, పుష్పలత, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహసీల్దార్ మాణిక్యరావు, ఎంపిడిఓ ఎర్రయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 43వ డివిజన్ వార్డు సభలో స్థానికుల ఆగ్రహం


- ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులో మాజీ కార్పొరేటర్ విశాలినిరెడ్డి పేరు
- అధికారులను నిలదీసిన స్థానిక ప్రజలు, కార్పొరేటర్ ప్రశాంతిరెడ్డి



నిజామాబాద్ (ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్) : నిజామాబాద్ నగరంలోని 43వ డివిజన్ ప్రజాపాలనలో స్థానిక ప్రజలు అధికారులను నిలదీశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన వారికి రైతుభరోసా కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. నగరంలోని పాత అంబేద్కర్ భవన్ లో జరిగిన 23వ డివిజన్ వార్డు సభలో ప్రజలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ జాబితాలో స్థానిక మాజీ డివిజన్ కార్పొరేటర్ విశాలినిరెడ్డి పేరును 106 సీరియల్ నంబర్ లో పేర్కొనడం పట్ల ప్రజలు మండిపడ్డారు. ఇది వరకు రెండుసార్లు కార్పొరేటర్ గా, ఆమె భర్త చామకూర ప్రభాకర్ రెడ్డి సూడా చైర్మన్ గా పని చేశారు. వారిని ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుగా చేర్చడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారిని ఏ విధంగా అర్హులుగా చేర్చారని మండిపడ్డారు. అధికారులు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు చెత్తబుట్టపాలు చేశారని మండిపడ్డారు. అనర్హులను ఏ విధంగా జాబితాలో చేర్చారని సర్వే అంతా బూటకమని అన్నారు. సర్వే అంతా కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో జరిగిందని, అర్హులను వదిలేసి కాంగ్రెస్ కార్యకర్తలకు పేరు జాబితాలో ఉండడం నిదర్శనమన్నారు. తక్షణమే అనర్హుల పేర్లు జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటాం

- ఎంపి ధర్మపురి అర్వింద్



నిజామాబాద్ (ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్) : భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33 మంది బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో చనిపోయిన, వివాహమైన, నూతన గృహప్రవేశం, హాస్పిటల్ బిల్లులు తదితర కేసులకు తన ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాల లబ్ధి..

- జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు..
- అది ప్రాథమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదు..
- నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్‌లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, జనవరి 22(నినాదం న్యూస్): ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు...

- ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల జారీకి ప్రతిపాదనలను అందించాలి
- గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జనవరి22(నినాదం న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఫ్లాగ్ హోస్టింగ్ చేస్తారని అన్నారు. ఉదయం 9.00 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా జరిగే జిల్లా స్థాయి వేడుకలో జాతీయ సమైక్యతను తెలియజేస్తూ 3 కల్చరల్ ప్రోగ్రాం లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి తెలిపారు. గణతంత్ర వేడుకల దయాస్, సీటింగ్ ఏర్పాట్లు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చేయాలని ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కల్పించాలి

- ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, జనవరి22( నినాదం న్యూస్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, డోబీ మిషనరీస్, ఎంసిహెచ్ డబ్ల్యు ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ వచ్చేనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం ఆర్చ్ నిర్మాణ విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ఆస్పత్రిలోని ప్రధాన ద్వారం వద్ద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏ విభాగం ఎక్కడుందని విషయంపై హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రోగుల సహాయకులకు తెలపాలని అన్నారు. ఆస్పత్రికి 10 ఏసీలు, రేడియాలజీ పోస్టులు వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రి నుంచి రోడ్డు అవతలకు మెడికల్ కళాశాలకు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్, ఆర్ఎంఓ డా. రాథోడ్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ జి. పార్వతమ్మ, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంపు ఆఫీసులో ఎల్‌ఓసీపత్రం అందజేత



ఖమ్మం, జనవరి22( నినాదం న్యూస్): ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన పగిడిపల్లి వెంకయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్ ) ఎల్ వో సీ మంజూరైంది. హైదరాబాద్ లోని నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అత్యవసర చికిత్స కోసం రూ. 2.50 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం ఖమ్మం లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఎల్ వో సీ పత్రాన్ని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు మెరుగైన వైద్య సేవలు పొందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంలా మారిందని తెలిపారు. ఎంపీ కృషితో ఇప్పటికే పలువురికి ఎల్ వో సీ లు అందజేశామన్నారు. బాధిత కుటుంబ సభ్యులు స్పందిస్తూ.. తమ బాధను అర్థం చేసుకొని.. సత్వరమే ఎల్ వోసీ మంజూరు చేయించారని పేర్కొంటూ.. ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కారేపల్లి మండల నాయకులు ఖమ్మెట తిరుపతిరావు, రైతుబంధు మాజీ కన్వీనర్ గుగులోతు శ్రీను, నాయకులు మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మారావుకు పరామర్శ



ఖమ్మం, జనవరి22 (నినాదం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పరామర్శించారు. ఉత్తరాఖండ్ పర్యటనకు వెళ్లిన ఆయన అస్వస్థతకు గురై చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపాన ఉన్న గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన్ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ సలీం తదితర ప్రముఖులు పద్మారావును పరామర్శించారు.

## నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి తనిఖీచేసిన కలెక్టర్



మెదక్ ప్రతినిధి జనవరి 22 (నినాదం న్యూస్): వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ఆసుపత్రులపై అనవ్య వార్తలు ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి మొత్తం అన్ని వార్డులు పరిశీలించి సిబ్బంది, హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు , రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందులు లేక రోగుల అవస్థలు అని కొందరు ఆ వాస్తవ వార్తలు వ్యాప్తి చేయడం వీటిపై స్పందించి ఆసుపత్రికి ఆకస్మికంగా పరిశీలన చేయగా అది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది విధి నిర్వహణపై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. డాక్టర్ల మనోధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల

- కానిపక్షంలో కాలేజీల నిరవధిక బంద్
- వీసీ యాదగిరి రావుకు వినతిపత్రం ఇచ్చిన ప్రైవేట్ డిగ్రీ యాజమాన్యాలు



నిజామాబాద్ (ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్) : ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులను విడుదల చేయకపోతే కాలేజీల నిరవధిక బంద్ తప్పదని కళాశాలల యాజమాన్యాలు వైస్ ఛాన్సలర్ కు మొరపెట్టుకున్నాయి. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాని పక్షంలో కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని బుధవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య యాదగిరి రావుకు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు వినతి పత్రం అందజేశారు. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిన తమకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం న్యాయం కాదని అన్నారు. గత సంవత్సర కాలం నుండి సిబ్బంది జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లాలని వీసీ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, మారయ్య గౌడ్, శంకర్, నరాల సుధాకర్, జైపాల్ రెడ్డి, బాలాజీ, గిరి, శ్రీనివాస్, సుజన్ రెడ్డి, మహేష్, దుష్యంత్, రమణ, శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, నవీన్, హరికృష్ణ సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా బేటీ బచావో.. బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు





ఖమ్మం, జనవరి22( నినాదం న్యూస్): జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు ఎస్ ఎస్ సి గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ర్యాలీ మరియు డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి సమీన్ బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల వలన వారి చదువు ఆగిపోవడం, లేదా అర్ధంతరమైన పనికిరాకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది, బాల్య వివాహం లింగ వివక్ష, జబ్బులు, బీదరికమనే క్షిష్టమైన విష వలయం గా నిర్మాణ్నానికి లోనౌతారని, లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయని వాటిని తగ్గించుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని వివరించారు. మహిళా సాధికారత జిల్లా సమన్వయకర్త ఎస్.డి. సమీన్ జెండర్ స్పెషలిస్ట్, పి. ప్రమీల ఎస్.ఎఫ్.ఎల్ కే. సతీష్, అకౌంట్ అసిస్టెంట్, అక్బర్ సలీమ్, బి.నాగేంద్ర, స్ఖూల హెచ్ ఎం శ్రీ రాజేంద్ర ప్రసాద్ %డ% టీచర్స్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, శక్తి సదన్ సూపరింటెండెంట్ ప్రభావతి మరియు తదితరులు పాల్గొన్నారు..

## క్యాలెండర్‌ను ఆవిష్కరణ



నిజామాబాద్ (ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్) : స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ క్యాలెండర్ 2025ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. అలాగే జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్నేహ సొసైటీలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# వేద విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాం

## ● ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, జనవరి22(నినాదం న్యూస్):** కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. హంపీకి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న వేద విద్యార్థుల అకాల మరణంతో తీవ్ర శోకంలో ఉన్న వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని ట్విటర్‌లో పేర్కొన్నారు. కర్ణాటక రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కర్ణాటక జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బుధవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏపీకి చెందిన విద్యార్థులతో పాటు నలుగురు దుర్మరణం చెందారు. మృతులను మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన వారిగా గుర్తించారు. విద్యార్థులు వాహనంలో కర్ణాటక హంపీ క్షేత్రంలోని నరహరి తీర్థుల ఆరాధన కోసం తుఫాను వాహనంలో బయలుదేరి వెళ్లారు. మంత్రాలయం నుంచి మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్లగా.. ఉత్తరకన్న జిల్లాలో సింధనూరు వద్ద ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో 14 మంది విద్యార్థులు ఉన్నారు. ఘటనలో వాహనం డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో డ్రైవర్ శివ, విద్యార్థులు అభిలాష, హైవదన, సుజేంద్ర, ఉన్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ



**అమరావతి, జనవరి22 (నినాదం న్యూస్):** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ విచారణకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సత్యనారాయణ మూర్తిని నియమించింది. విచారణ జరిపి 6 నెలల్లో నివేదిక ఇవ్వాలని కోరింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుపతిలో టోకెన్ల కేంద్రాలను నెలకొల్పింది. అయితే ఈనెల 8వ తేదీన పద్మావతి పార్కులో నెలకొల్పిన టోకెన్ల వద్ద జరిగిన తొక్కిసలాటలో 6 గురు చనిపోగా 50 మంది వరకు భక్తులు గాయపడ్డారు. టీటీడీ చరిత్రలో ఎన్నడూ జరుగని విధంగా తొక్కిసలాట జరగడం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో టీటీడీ, కూటమి ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెంటనే ఆసుపత్రిలో చికిత్స పొందిన క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరికి రూ. 5 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ. 2లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ తొక్కిసలాటలో పోలీసు, అధికారుల వైఫల్యం ఉందంటూ ఎస్పీ సుబ్బరాయుడుతో పాటు డీఎస్పీని, గోశాల అసిస్టెంట్‌ను డైరెక్టర్‌ను అక్కడి నుంచి బదిలీ చేశారు. టీటీడీ పాలక మండలికి కూడా ముఖ్యమంత్రి చివాట్లు పెట్టిన విషయం తెలిసిందే.

## సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా..

### ● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ వివరించారు.

## పోలీసుల స్పెషల్ డ్రైవ్

### ● పట్టుబడిన నెంబర్ ప్లేట్ లేని 25 బైకులు



**చేవెళ్ల, జనవరి 22(నినాదం న్యూస్):** నంబర్ ప్లేట్లు లేకుండా బైకులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీఐ భూపాల్ శ్రీధర్ ఆదేశాల మేరకు, పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నెంబర్ ప్లేట్లు లేకుండా,సగం విరిగిపోయిన నంబర్ ప్లేట్లతో, అక్షరాలను టాంపరింగ్ చేసిన నెంబర్ ప్లేట్లతో వాహనాలు నడుపుతున్న 25 మందిని పట్టుకొని వారికి ట్రాఫిక్ చలాన్లు విధించి వారికి కొత్త నెంబర్ ప్లేట్లు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక మీదట ఎవరైనా నెంబర్ ప్లేట్లు టాంపరింగ్ చేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా గాని వాహనాలు నడిపినచో వారి మీద చట్టరీత్యా తగు చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహగానాలు



**అమరావతి, జనవరి22(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీకి అధ్యక్షురాలిగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికి పోటీగా మరికొందరు సిద్ధంగా ఉండడంతో మరోసారి ఆ పదవిపై ఆమె స్పందించారు. ఏడాదిన్నర కాలంగా ఏపీలో బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేస్తున్న ఆమెకు పోటీగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి, విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథితో పాటు మరికొందరు ఉన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసినా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ మరోసారి అధ్యక్ష పదవిపై స్పందించారు. అధిష్టానానికి నాపై నమ్మకం ఉంది. ఏ పదవిచ్చినా నేను తీసుకుంటా. ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసులో ఎందరైనా ఉండవచ్చు. తప్పులేదు. ఈ విషయంలో కేంద్ర నాయకత్వం టీంను ఏర్పాటు చేసి అధ్యక్షుని పేరును ఖరారు చేస్తుందని అన్నారు. గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ మెజారిటీ సాధించడంలో పురందేశ్వరి కీలక పాత్రను పోషించారు. అటు బీజేపీ అధిష్టానాన్ని, ఇటు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లతో ఘన విజయాన్ని సాధించింది. వైసీపీ కేవలం 11 స్థానాలతోనే సరిపెట్టుకుంది. టీడీపీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. జనసేన 21కి 21 స్థానాలు సొంతం చేసుకుంది. ఇక బీజేపీ మొత్తం 10 చోట్ల పోటీ చేయగా 8 సీట్లలో గెలుపొందింది. ఇక 25 పార్లమెంట్ స్థానాలకు గాను కూటమి 21 స్థానాను కైవసం చేసుకుంది. పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందింది.

## డ్రైనేజీ పైప్‌లైన్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

### ● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** డ్రైనేజీ పైప్‌లైన్‌కు ఎవరు అంతరాయం కలిగించిన చర్యలు తీసుకుంటామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గోపాల్ నగర్ నుండి ముళ్ల కత్వ వరకు ఏర్పాటు చేసే డ్రైనేజీ పైపులైను గోపాల్ నగర్ కాలనీ దగ్గర వచ్చేసరికి కొంతమంది ఫ్లాట్ యజమానులు మా స్థలము నుండి పైప్ లైన్స్ ఏర్పాటు చేయొద్దని అభ్యంతరం చేస్తున్నారని గోపాల్ నగర్ కాలనీ వాసులు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తెలిపారు. బుధవారం గోపాల్ నగర్ కాలనీకి వెళ్లి పరిశీలించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాల్ నగర్ లేఅవుట్ గుండె వెళుతున్న రోడ్డు వాటర్ వర్క్స్ సంబంధించిందని, అంతేకాకుండా జిహెచ్ఎంసి లో 200 ఫీట్లు గా మాస్టర్ ప్లాన్ లో గుర్తించారన్నారు. కాబట్టి ఈ పైపులైను ఏర్పాటు కు అంతరాయం కలిగించిన వారిపై తగిన చర్యలు తీసుకుని వచ్చే వర్షాకాలం లోపల పనులు పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఇట్టి పనులకు ఎవరైనా అంతరాయం కల్పించినట్లయితే వారు వారి డాక్యుమెంట్లు టౌన్ ప్లానింగ్ వారు వారి డాక్యుమెంట్లు పరిశీలించి, కూకట్ పల్లి, మియాపూర్ తహసిల్దార్ లను సంప్రదించి తగిన మార్కింగ్ ఇవ్వాలని అధికారులను కోరారు. పైప్ లైన్స్ నిర్మాణం పనులు ఆపినట్లైతే మియాపూర్ పీఎస్‌లో కంప్లైంట్ చేయాలనీ , ఈ డ్రైనేజీ పైప్ లైన్లు వలన గోపాల్ నగర్ కాలనీ వారికి ఎంతో ఉపయోగ పడుతుందని, కావున అసోసియేషన్ వారందరూ కలిసి ఇట్టి పనులు పూర్తయ్యేలాగా అధికారులకు సహకరించాలని గోపాల్ నగర్ వాసులను యం.ఎల్.ఎ గారు కోరారు. అలాగే కూకట్ పల్లి తహసిల్దార్, మియాపూర్ తహసిల్దార్ తో కలిసి సర్వే చేసి తగిన విధంగా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ వారికి అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, తహసిల్దార్ స్వామి, వాటర్ వర్క్స్ జియం ప్రభాకర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి రమేష్, డిఈ శంకర్, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్టకు భంగం కల్గించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ● బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి
### ● కాళేశ్వర ఈఓ ఆఫీస్ ఎదుట బీజేపీ నాయకుల ధర్నా



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** దక్షిణ కాశిగా పేరొందిన కాళేశ్వర ఆలయ ప్రతిష్టకు భంగం కల్గించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కాళేశ్వర ఆలయ ఈఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గర్భాలయంలో తలుపులు మూసి, దర్శనాలను నిలిపేసి సాక్షాత్తు స్వామి వారి సన్నిధిలో ఫోక్ సాంగ్ షూట్ చేయడం భక్తుల మనోభావాలపై తీవ్ర ప్రబావం చూపుతుందన్నారు. ఈ విషయంలో ఆలయ అధికారుల ద్వంద్వ వైఖరి ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు. సాక్షాత్తు గర్భ గుడిలో ఈఒ, దాదాపు 50మంది సిబ్బంది మధ్యలో కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా షూటింగ్ చేశారని,ఇందుకు బాధ్యుడైన ఆలయ ఈఓను వెంటనే సస్పెండ్ చేసి, మధుప్రియ చేసిన సాంగ్ షూటింగ్ డిలీట్ చేయడంతో పాటు సంబందిత యూట్యూబ్ చానెల్‌ను బ్యాన్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటపై కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో అధికారికంగా యూట్యూబ్ చానెల్ ని బ్యాన్ చేయాలనీ లిఖితపూర్వకంగా లెటర్ అందజేయడం జరిగిందని, డెప్యూటీ కమీషనర్, ఆర్జేసీతో మాట్లాడినట్లు చెప్పారు. దేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశ అధ్యాత్మిక దేశంగా, దేశ సంసృతిని ప్రపంచ దేశాలు అనుసరించే విధంగా దేశ గౌరవాన్ని పెంచుతుంటే మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు మాత్రం ఆలయ ప్రతిష్టను భంగం కల్గించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.దేశంలో రెండవ కాశీగా పేరు పొందిన కాళేశ్వర ఆలయాన్ని దేశవ్యాప్తంగా సముచితంగా ఆలయ ప్రతిష్టను పెంచే భాధ్యత మంత్రిపై ఉందన్నారు. కాళేశ్వర క్షేత్రంలో జరిగిన సంఘటనపై స్పందించి ఇందులో పాత్ర పోషించిన ప్రతి ఒక్కరిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, బొల్లం కిషన్, గోరె శ్రీకాంత్, కాటారం, మాలహార్ రావు మండల అధ్యక్షులు పాగే రంజిత్, బండ శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్, కొక్కు శ్రీనివాస్, అడప లక్ష్మినారాయణ, ఐలయ్య యాదవ్, వంశీ, వెంకటేష్, మహేష్ తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నడక సాధనతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### ● గుండె వైద్య నిపుణులు
### డాక్టర్ పేర్ల హర్ష తేజ



**ఖమ్మం, జనవరి22( నినాదం న్యూస్):** ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ లో బుధవారం విశ్రాంత పోలీసు అధికారులకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరములో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్య విషయమై చాలా జాగ్రత్తలు తీసుకోవాలని. కనీసం అరగంట నడక సాధన లేదా యోగా చేయాలని షుగర్ వ్యాధిగ్రస్తులు తప్పకుండా గుండెకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విశ్రాంత పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు లాభాపేక్ష లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పేర్ల హర్ష తేజని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛముతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ సుధాకర్ రావు , రిటైర్డ్ ఎస్సైలు రామచంద్ర రాజు, రాజమణి,ఇస్మాయిల్, అహ్మద్ మరియు మహబూబ్ అలీ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల

### ● మే 3 నుంచి 9వ తేదీ వరకు పరీక్షలు




**అమరావతి,జనవరి22(నినాదం న్యూస్):** ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్?లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్?-1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్?లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి ఐ . నరసింహమూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## ఏపీ మాజీ మంత్రిపై కేసు నమోదు



**అమరావతి,జనవరి22(నినాదం న్యూస్):** ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కావలి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు రావడంతో కాకాణిపై కేసు నమోదు చేశారు. కొన్ని రోజుల కిందట బోగోలు మండలం కోళ్లదిన్నెలో మాజీ మంత్రి కాకాణి అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్న ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులైన నిరుపేదలు సంక్షేమ పథకాలు అందుకోవాలి

### ● అదనపు కలెక్టర్ లింగ్యానాయక్




**కొడంగల్, జనవరి 22 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండలం లోని బొట్లవాణి తండాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నిరుపేద ప్రజలందరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు ల విధివిధానాలు వివరించారు. ఇప్పటి వరకు అధికారులు సేకరించిన రైతువ్యవసాయ సాగుభూమి, రేషన్ కార్డుల జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వివరాలను చదివి వినిపించారు.రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ గా సాగుతుందని,రేషన్ కార్డులు అందలేని వారు ప్రభుత్వ అధికారుల దగ్గర దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.ఇళ్ళు లేని పేదలందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ప్రభుత్వం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శైలజ, పంచాయతీ కార్యదర్శి శివలింగప్ప, గ్రామ సభ ప్రత్యేక అధికారి సురేందర్ రెడ్డి, వెంకట్రాములు మాజీ వైస్ ఎంపిపి దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### ● అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు
### ● గందరగోళంగా మంగళతండ, అమీనాబాద్ గ్రామసభ



**కోదాడ/రూరల్/అనంతగిరి, (నినాదం న్యూస్):** ప్రజా పాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి అని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా కోదాడ రూరల్ మండల పరిధిలోని ద్వారకుంట, గణపవరం, ఎర్రవరం, మంగళ్ తండా గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ద్వారకుంట, గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభను అధికారులు నిర్వహించారు. అధికారులు గతంలో అప్లై చేసుకున్న సంక్షేమ పథకాల కు సంబంధించిన లిస్టులో ఉన్న పేర్లను చదివి గ్రామస్తులకు వినిపించారు. దీంతో లిస్టులో తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. దీంతో కొంతసేపు గ్రామసభ రసాభాసగా మారింది అసలైన పేదవారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అనంతరం గ్రామ సభకు విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ రాంబాబు వివరంగా గ్రామస్తులకు తెలియపరచడంతో అప్పటివరకు రసాబాసాగా ఉన్న గ్రామసభ సవ్యంగా జరిగింది. ప్రతి ఒక్క సమస్యను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి అని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని గణపవరం, యర్రవరం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలి అని సూచించారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. అదేవిధంగా మండల పరిధిలోని మంగళ్ తండ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ గందరగోళంగా సాగింది. గ్రామస్తులు తమ పేర్లు చదివిన లిస్టులో రాలేదని అధికారులను నిలదీశారు. అధికారులకు గ్రామస్తులకు వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులు చదివిన లిస్టులో అనర్హుల పేర్లు కూడా చేర్చారని ఆందోళన చేశారు. పేద ప్రజలు పేదలుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఏ విధంగా సర్వే చేశారు అని కార్యదర్శి పై గ్రామస్తులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు కలగ చేసుకోవడంతో పరిస్థితి చక్కబడింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీ ఓ పాండురంగన్న, ఏవో రజని, స్పెషల్ అధికారి రవి, కార్యదర్శులు జీవిత, స్వాతి, జీ వెంకటేశ్వరరావు, ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**అనంతగిరిలో...**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాలకు సంబంధించి మంగళవారం నుండి ఈనెల 24వ తారీఖు వరకు సంక్షేమ పథకాల పై గ్రామసభలను ప్రభుత్వం చేపట్టింది. మొదటిరోజు అనంతగిరి మండల కేంద్రంతో పాటు ఖానాపురం, వెంకట్రాంపురం, పాత గోల్ తండా, త్రిపురవరం గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క పేర్లను గ్రామ సభలో చదివి వినిపించారు. అర్హత ఉన్న దరఖాస్తు చేసుకున్న మా పేర్లు ఎందుకు రాలేదని పలు గ్రామాలలో ప్రజలు అధికారులను నిలదీసారు. న కాంగ్రెస్ నాయకులు కలగజేసుకుని ప్రజలకు నచ్చ చెప్పారు. దీంతో మొదటి రోజు గ్రామసభలు మూగిసాయి. రెండవ రోజు అనంతగిరి మండల వ్యాప్తంగా పాత గోల్ తండా, అమీనాబాద్, వాయల సింగారం, వసంతాపురం లక్కవరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ప్రారంభమయ్యాయి. లక్కవరంలో 9 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామసభ 9:45 నిమిషాలకు ప్రారంభమైంది. అమీనాబాద్ పాత గోల్ తండాలో జరిగిన సభలు రసభాసగా మారాయి. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో హిమబిందు, ఎంపీడీవో సుష్మ, ఏవో అందే సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా జరగాలి

- ప్రజల తరపున అధికారులను నిలదీయండి
- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి22(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యల పై అనుసరించాల్సిన కర్తవ్యాలపై కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశ నిర్దేశాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్లు, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ పారదర్శకంగా జరిగే విధంగా, అర్హులందరు లబ్ధి పొందేందుకు పక్కా ప్రణాళికతో అధికారులను నిలదీయాలని ఎమ్మెల్యే అన్నారు. దరఖాస్తు చేసుకున్న కొంతమంది పేదల పేర్లు జాబితాలో పొందుపర్చలేదని, కేవలం అయిదు శాతం అంటే నూటికి అయిదు మంది చొప్పున లబ్దిదారులను ప్రభుత్వం గుర్తించడాన్ని గట్టిగా ప్రశ్నించాలన్నారు. ప్రజలతో కలిసి అధికారులను నిలదీయాలని ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలు పలు సూచనలు చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులను తప్పుదోవ పట్టించి జాబితాను తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని, అధికారులు పారదర్శకంగా పని చేయాలని లేదంటే అధికారులపై చర్యల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోతాను అని ఎమ్మెల్యే సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి బూతులో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో లేనివారి పేర్లను ఎందుకు తొలగించారో ప్రజల సమక్షంలోనే అధికారులను నిలదీయాలని పార్టీ కార్యకర్తలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశాంతి రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జగదీష్ గౌడ్, బద్దం పరశురామ్ రెడ్డి, మురుగేశ్, అమీనుద్దీన్ ,లక్ష్మణ్ యాదవ్, వసాగోని శ్రీనివాస్ గౌడ్, సిద్ది రాములు, డోలి రమేష్, చిన్న యాదవ్, డిల్లి పరమేశ్, శోభన్ బాబు,శేఖర్ గౌడ్, తుపాకుల జనార్దన్, సంతోష్ నాయుడు, ఎం రాజశేఖర్ రెడ్డి, సురేష్, తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకారం అందించండి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కొంపల్లి మున్సిపాలిటీ ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తోడ్పాటునందించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించి ప్రత్యేక నిధులతో వారి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని అన్నారు. కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు వల్లెపు అంజయ్య, మంజల వెంకయ్య, వల్లెపు మహేష్, బోసు సుధాకర్, కే.స్వామి, ఎస్.వెంకటేష్, ఓ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా..



**చేవెళ్ల, జనవరి 21 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో అన్మోల్ గార్డెన్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగినట్లు షాబాద్ సిఐ కాంత రెడ్డి తెలిపారు. షాబాద్ పోలీస్ వారు తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్మోల్ గార్డెన్ సమీపంలో ఒక ఆటో రోడ్డు ప్రమాదానికి గురయ్యింది. సర్దార్ నగర్ నుండి షాబాద్ గ్రామానికి ప్రయాణిస్తున్న ఆటోలో 5 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం కుక్క ఆకస్మికంగా ఆటో ముందు రావడంతో జరిగిందన్నారు. డ్రైవర్ డి. రాములు కుక్కను తప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికునికి కాలి ఫ్యాక్చర్ అయ్యింది, ఇతరులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## నేడు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం


- టీడబ్ల్యూజేఎఫ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను వెల్లడి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్):** నారాయణపేట జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఈనెల 23వ తేదీన గురువారం రోజు జరుగుతుందని టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను తెలిపారు. మహాసభల అనంతరం తొలిసారి జరిగే ఈ సమావేశానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీ హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. నారాయణపేట పట్టణ జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్‌లో గల టిడబ్ల్యూజేఎఫ్ నూతన జిల్లా కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఫెడరేషన్ జాతీయ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, కార్యవర్గ సభ్యులు సకాలంలో విధిగ హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలు చేయనున్నట్లు లొట్టి శ్రీను తెలిపారు. కావున సకాలంలో కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం

- డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ నిజాంపేట్ భవ్యాస్ క్లబ్ హౌస్, 15వ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్ నల్ల పోచమ్మలో ప్రజా పాలనా కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని 9వ డివిజన్ కార్పొరేటర్ రజిత రవికాంత్, 15వ డివిజన్ కార్పొరేటర్ గాజుల సుజాత, 20డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్ తో కలిసి వార్డ్ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం, 9, 10,11వ డివిజన్ లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, 128మంది గుర్తింపు, ఇల్లు స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా 1 ఒక్కరు గుర్తింపు,అదే విధంగా 74 మందికి ఇందిరమ్మ ఇండ్లు, అనంతరం 15వ డివిజన్‌లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు 325 మంది గుర్తింపు, ఇల్లు స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా 72 మంది గుర్తింపు,అదే విధంగా 505 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్ఓ ప్రభుదాస్, ఏఈలు గన్న ప్రసన్న, ప్రవీణ్, ఆర్వో రమేష్, వార్డు ఆఫీసర్ లు లోహిత, యశ్వంతి, వెంకట్, శ్రీకాంత్, పవన్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో రూ.18 లక్షల నిధులతో యూజీడీ నిర్మాణం

- పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి22 (నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం పరిధి అన్ని కాలనీల అభివృద్ధి కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని నియోజక వర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధి కుషాయిగూడ విలేజ్ లో 18 లక్ష రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, జలమండలి డిజిఎం సతీష్, ఏఈ సందీప్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, శివ గౌడ్, చక్రపాణి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇది ప్రజా పాలన కాదు-ప్రజా వ్యతిరేక పాలన

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్) :** ఇది ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలనాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు.నగరంలోని బిఆర్ఎస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర రెన్యువబుల్ ఎనర్జీ కార్పొరేషన్ చైర్మన్ వై. సతీష్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ సభల నిర్వహణలో ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో జనవరి 26 నుంచి అమలు చేయబోయే నాలుగు పథకాలకు 40 వేల కోట్లు అవసరమంటూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో చిత్తశుద్ధి లేదని, ప్రజల దృష్టి మరల్చి కేవలం కాలయాపనే కనిపిస్తుందని విమర్శించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కొత్తగా మూడవసారి దరఖాస్తులు స్వీకరించడం ఏమిటి? గతంలో ఇచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెండవసారి గ్రామ సభలు నిర్వహించి తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యాయి? తాజాగా మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను తూతూ మంత్రంగా నిర్వహిస్తూ పేరుకు 4-5 మంది లబ్ధిదారులకు అందించి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత సంవత్సర కాలంగా ప్రభుత్వ విధివిధానాలతో హైదరాబాద్ నగరం అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికలప్పుడు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తూ దేవుళ్లపై ఒట్లు వేసి దేవుళ్ళనే మోసం చేసే ఈ ముఖ్యమంత్రి కి ప్రజా ప్రతినిధులన్నా, ప్రజలన్నా, మీడియా సోదరులన్నా ఓ లెక్కనా అని మండిపడ్డారు ? కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉన్నదని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే వరకు ప్రభుత్వాన్ని బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ పార్టీ తరపున నిలదీస్తూనే ఉంటామని వివరించారు.

## సంక్షేమ పథకాల దరఖాస్తులు నిరంతరం ప్రక్రియ

- అర్హులైన వారందరికీ అందించే లక్ష్యంతో ప్రభుత్వం
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి22(నినాదం న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడు చింతలపల్లి మండలంలో కోల్తూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అంతే కాకుండా గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి తహాసీల్దార్ నర్సింహారెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాక్టర్లు సమయపాలన పాటించాలి

- ఆకస్మికంగా హెల్త్ సెంటర్లను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథస్వామి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి22(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. చెంగిచెర్ల భగత్‌సింగ్ నగర్ లోని బస్తీ దవాఖాన, మెడిపల్లిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, నారాపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల పరీక్షలు, ప్రసవాలు, ల్యాబ్ సేవలు, రోగ నిర్ధారణ, ఫార్మసీ స్టాక్‌లు, టీకాలు మందుల నిల్వలను సమీక్షించారు. అదనపు ఆపరేషన్ థియేటర్లు లేబర్ రూమ్‌ల అవసరాలను డాక్టర్ రఘునాథస్వామి పరిశీలించారు. వైద్య అధికారులు అందరు సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. మందుల నిల్వలను పర్యవేక్షించి, జిల్లా డ్రగ్స్ స్టోర్ నుండి అవసరమైన మందులను సేకరించాల్సిందిగా ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరపున ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అందించే అన్ని ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూడాలని, ఏదైనా నిర్లక్ష్యం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిబ్బందిని ఆయన హెచ్చరించారు.

## నేడు ప్రతి తండాల్లో జెండా ఆవిష్కరణ




**మహేశ్వరం, జనవరి 22 (నినాదం న్యూస్)** నేడు ప్రతి తండాల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ వాడల్లో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సభ్యులు తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభావత్ రాములు నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) జనవరి 30 న 1953 లాల్ బహదూర్ శాస్త్రి చేతుల మీదగా స్థాపించబడిన ఆదివాసుల గిరిజనుల దినోత్సవం వేడుకలు 72 వ సంవత్సరం పూర్తి చేసుకుని 73 వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా ఉత్సవాలు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) జెండా ఆవిష్కరణ చేపడుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో పీపుల్ ప్లాజా న్యూ డాక్టర్ అంబేద్కర్ ఆదర్శ నగర్ ఆవరణలో ఉచిత రక్తదానం నిర్వహించనున్నారు. బషీర్ బాగ్ లో ముఖ్య అతిథులు నాయకులు సమావేశము నిర్వహించనున్నారు. లంబాడా గిరిజన నాయకులు పెద్దలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిషన్ రాథోడ్, గోపి, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మరకత శ్రీ లక్ష్మీ గణపతి ప్రత్యేకపూజలు



**అల్వాల్, జనవరి 22 (నినాదం న్యూస్):** కాలాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతంలో మలిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారిని దర్శించుకున్న భక్తుల పాలిట కొంగుబంగారమై భక్తుల సర్వాభిష్టాలను నెరవేరుస్తూ దేదీప్యమానంగా వెలుగొందుతూ ఆటంకాలను తొలగించి సకల శ్రేయస్సులు కలుగుతాయని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు శుభ బుధవారం వేకువ జామునే సుప్రభాత సేవలు 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు లక్ష్మీ గణపతి మూల మంత్రము శ్రీ మహాలక్ష్మి హోమములు జరిపించారు ఈ పూజలో పాల్గొన్న వారికి ఆర్థిక అనారోగ్య గృహ వాస్తు నరదృష్టి దోషాల నివారణ కలుగుతుందని తెలియపరిచారు అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్న ప్రసాదము ట్రస్టు ద్వారా ప్రతిరోజు దేవాలయంలో మరియు చిలకలగూడ చౌరస్తాలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఎందరో అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ గావించబడుతుంది భక్తులు అన్న ప్రసాద ట్రస్ట్ కు తోచిన విధంగా వస్తు రూపేనా గాని నగదు రూపేనా గాని ఆదుకోవాలని తెలియపరిచారు ఆలయ అభివృద్ధికి కూడా సల సేకరణ కొనసాగుతుందని సహకరించాలని భక్తులను కోరారు,

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**మహేశ్వరం, జనవరి 22 ( నినాదం న్యూస్):** నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ మరియు అల్మాస్ గూడాకి చెందిన పలు డివిజన్లలో జరిగిన ప్రజాపాలన వార్డు సభలలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి అని, అన్ని వర్గాల ప్రజలకి రేషన్ కార్డులతో పాటు గ్రామాలలో ఉన్న రైతులకి రైతు భరోసా అందజేయడం కోసం మరియు ఇల్లు లేని నిరుపేదలకి ఇందిరమ్మ ఇల్లులను ఏర్పాటు చేసే దిశగా ప్రజల సమక్షంలోనే వాటి యొక్క అర్హులని ప్రకటించడం చాలా అభినందనీయం అని అన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ పి.సరస్వతి, కార్పొరేటర్లు సుర్గంటి అర్జున్, పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, నాయకులు గట్టు బాలక్రిష్ణ, నయన చారి, పెద్దబావి బాబు, బొల్లాపల్లి కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెూరేబ్ చిల్డన్స్ ఆర్ఫనేజ్ అనాధ పిల్లల ఆశ్రమ భవనాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో హెూరేబ్ మినిస్ట్రీస్ వారు నిర్మించిన (హెూరేబ్ చిల్డ్రన్స్ ఆర్ఫనేజ్) అనాధ పిల్లల ఆశ్రమ భవనాన్ని ప్రారంభించుటకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట హెూరేబ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అనాధల పిల్లలకు ఆశ్రమంను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. నిరుపేద ప్రజలకు ఈ ఆశ్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆశ్రమ నిర్మాణానికి కృషి చేసిన సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెూరేబ్ మినిస్ట్రీస్ సభ్యులు మధుకర్ బైల్ల, సోను మధుకర్, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా స్కోర్ సాధించాలి

- పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సూర రవిచంద్రారెడ్డి ఆదేశాల మేరకు 10వ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా మార్కులు ఎలా సాధించాలి అన్న అంశంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా " ప్రెస్ లెస్ స్కోర్ మోర్" అన్నా అంశంపై గురు చరణ్ ( విద్యావేత్త)చే మానసిక దృఢ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా వారి ఉపన్యాసం ద్వారా చైతన్యపరిచారు. రాబోయే తరంలో విద్యా విధానాన్ని వివరిస్తూ మానవ విలువలు, క్రమశిక్షణ తో చేసే ఏ పనైనా దృఢంగా విశ్వసనీయంగా ఎదుటివారి మనసును గెలిచే విధంగా తయారవడానికి దోహదపడతాయని వారి ఉపన్యాసంలో వివరించారు. టి వి ఆర్ విద్యాసంస్థల విద్యార్థుల కొరకు ప్రత్యేకతలకు ఆహ్వానించిన యాజమాన్యానికి గురుచరణ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.వాక్చాతుర్యం ద్వారా విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని నింపిన గురు చరణ్ న్ను టీవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ టి.కోటి రెడ్డి అభినందించారు.

## రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, జనవరి 22(నినాదం న్యూస్):** కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

## జోరుగా టిపిటిఎల్ ఏ నామినేషన్లు



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో పలువురు ఉత్సాహవంతులు అధ్యక్ష పోటీకి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం ఎన్నికల చీఫ్ అధికారి పుల్లూరి సంపత్ రావుకు కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్కు చెందిన ప్రైవేటు ఉపాధ్యాయురాలు డి స్వర్ణలత తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల ముఖ్య అధికారికి అందించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని ఒకసారి తనకు అవకాశం కల్పించి గెలిపించాలని ఆమె వేడుకున్నారు. ఈనెల 26న జరిగే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు



### నారాయణపూర్ రిజర్వాయర్ పనులు

# ఏడాదిలోగా పూర్తి చేస్తాం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కరీంనగర్, జనవరి 22(నినాదం న్యూస్):** ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ, గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టకు నీరిచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని తెలిపారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నారు. రిజర్వాయర్ ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. నారాయణపూర్ లో నాలుగు ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వెలుగును నింపేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వివరించారు. రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కార్డు అందుతుందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఈనెల 26న మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల గతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును జనవరి నెలలోనే తీసుకువచ్చామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మెట్ట ప్రాంతంగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలో జల యజ్ఞంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ జలాశయానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. 90 శాతం పనులు కూడా పూర్తి చేసిందని అన్నారు. మిగిలిన 10 శాతం పనులను సర్కారు పట్టించుకోలేదని అన్నారు. నారాయణపూర్ జలాశయం పనులన్నీ పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫోజ్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ పాల్గొన్నారు.

## రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి

### ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించిన దళిత బంధు సాధన సమితి



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 5వ తారీఖు లోపు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత బంధు బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో లబ్ధిదారులు వేల మంది లబ్దారులతో బాధితులతో కలిసి చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని కోగిల మహేష్ కొలుగూరి సురేష్ హెచ్చరించారు... హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణంలో దళిత బంధు బాధితుల సమావేశంలో పాల్గొన్న కోకిల మహేష్ గత 13 నెలలుగా శాంతియుత మార్గంలో నూతన ప్రభుత్వానికి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు తమ ఆకాంక్షను తెలుపుతున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా స్పందించకుంటే కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు... మండలంలో సాధ్యమైన రెండో విడత దళిత బంధు నిధుల విడుదల రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కావడం లేదో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని తెలిపారు... దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే అదే దళితులు రాజకీయంగా ప్రభుత్వాన్ని పాతర వేయడం రాబోయే రోజుల్లో చూస్తారని వారు తీవ్రంగా మండిపడ్డారు... కచ్చితంగా రెండో విడత దళిత బంధు నిద్ర సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని దళితులకు న్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కడుపులో పెట్టి కాపాడుకుంటామని లేకపోతే ఊరురా దండోరా వేసి అయినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతామని తెలిపారు. దళితుల అభివృద్ధిపై

చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులను విడుదల చేసి దళితులకు న్యాయం చేయాలని కోరారు లేకపోతే హైదరాబాదును వేల మంది లబ్ధిదారులతో బాధితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్, ఆకాష్, బిక్షపతి రమేష్ ఉదయ్ విజయ్ శ్రీకాంత్ రీటా సరిత అరుణ ,ప్రవీణ్ రాష్ట్ర నాయకులు ఆరెందుల కుమారస్వామి తదితరులు దళిత బంధు బాధితులు పాల్గొన్నారు

# అసంపూర్తిగా స్మశాన వాటిక

- నిధులు లేక ఆగిన నిర్మాణపు పనులు
- దహన సంవత్సరాలకు ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న ఆ గ్రామానికి ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం అంతిమ సంస్కారాలను నిర్వహించడానికి కూడా సరైన సౌకర్యాలకు గ్రామస్తులు నోచుకోకపోవడం బాధిస్తోంది. గత పదిఏళ్ల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామానికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు స్మశాన వాటికను మంజూరు చేయగా సరిపడ నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా మిగిలింది. ఆ నిధులతో రెండు చితి పేర్చే గదులను నిర్మించారు. అప్పటి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రవి కృషితో స్మశాన వాటిక వద్ద బోరు, మోటారు మంజూరు చేయగా ఏర్పాటు చేశారు. అయితే స్మశాన వాటికను రోడ్డుకు లెవెల్ గా నేర్పకపోవడం, చితి గదులను ఎత్తులో ఏర్పాటు చేసి చుట్టూ చెట్లు చెదారం పెరిగి పాములకు, తేళ్లకు ఇతర జంతువులకు విష సర్పాలకు నిలయంగా మారింది. దీంతో గ్రామస్తులు ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలు అక్కడ చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్మశాన వాటికకు సుమారు 8 గుంటల స్థలం కేటాయించగా దానికి హద్దులు పెట్టకపోవడం, చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం, కంకర కుప్పలు, మొరం, రాళ్ల రప్పలు ఉండడంతో అంత్యక్రియలు నిర్వహించాలంటేనే అటువైపు వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారు. ద్వారము వద్ద పశువులను కట్టేసి పశువుల కొట్టంగా వాడుకుంటున్నారు. ఏపుగా పెరిగిన ముళ్ళ చెట్లు గుంతలతో స్మశాన వాటిక పూర్తిగా నిరుపయోగంగా మారింది. గత ఐదేళ్ల క్రితం కొత్తపల్లి గ్రామం మున్సిపాలిటీలోకి కలువగా నాటి నుండి ఎవరు పట్టించుకోకపోగా, ఏడాది క్రితము కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికారులకు, ప్రజా ప్రతినిలకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కొత్తపల్లి స్మశాన వాటికకు శాశ్వత కాంపౌండ్ వాల్, స్నానాల గదులు, అదనపు బోరును మంజూరు చేసి ప్రజలకు అంతిమ సంస్కారాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అణువుగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సంవత్సరాల కొద్ది తిరుగుతున్న పట్టించుకోవడం లేదు..!**

**– ఆకుల రవి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు. కొత్తపల్లి– హుజురాబాద్**

గత 12 ఏళ్లుగా గ్రామానికి స్మశాన వాటిక కావాలని అధికారుల చుట్టూ తిరిగితే నవమాత్రపు నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. గత ఐదేళ్లుగా మళ్లీ అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయగా స్మశాన వాటిక ఎంట్రన్స్ తోరణము, బోరుబావి, మోటారు బిగించడం, రెండు చితి పేర్చే గదులను నిర్మించారు. చితి గదులకు సమానంగా భూమిని చదును చేయకపోవడం రాళ్లూరప్పులు, ముళ్ళ చెట్లు పెరిగిపోవడం, చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడంతో జంతువులకు, విష సర్పాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని అంతిమ సంస్కారాలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా తగిన ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుకుంటున్నా.

## కోటి రెండు లక్షల నిధుల కేటాయింపు పై హర్షం

**మల్యాల, జనవరి 22( నినాదం):** మల్యాల మండల గ్రామాలకు కేంద్రం నుండి ఉపాధి హామీ పథకం కింద మల్యాల మండలానికి రూ ఒక కోటి రెండు లక్షల నిధులు మంజూరు కావడంతో బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు కేటాయింపుకు కృషిచేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ నిధులతో అభివృద్ధి పనులు వెంటనే జరిగేలా అధికారులను కోరుతామని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం తెలిపారు.

### వాసవి వనిత క్వీన్స్, గ్రేటర్ మెన్స్ క్లబ్

## నూతన కార్యవర్గం ఎన్నిక



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన వాసవి వనిత క్విన్స్ అండ్ మెన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు వాసవి వంట క్లబ్ రీజనల్ చైర్మన్ అయితే రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా వాసవి క్లబ్ సభ్యులందరూ కూడా సేవలు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆమె అన్నారు. వాసవి వనిత క్లబ్ ద్వారా గతంలో ఎన్నో సేవలు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా వాసవి వనిత క్లబ్ మెన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి అతిథులు గా వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ నుండి గవర్నర్ ఇల్లందుల కిషోర్, ముక్తా శ్రీనివాస్ తంగళ్లపల్లి రాజభాస్కర్, పవిత్రం శ్రీనివాస్, కొనుకు ముట్టి వెంకటేష్, పుల్లూరి బాల మోహన్, అఖినపల్లి శ్రీనివాస్, యాంసాని రమేష్, రావికంటి నీలకంఠం, జైన అర్చన, ఎల్లంకి ప్రదీప్ రావికంటి మధుబాబు గంప సురేందర్ నూక కృష్ణ అలాగే రీజియన్ చైర్ పర్సన్ అయిత రమాదేవి, జోనల్ చైర్ పర్సన్ నంగునూరి శైలజ హాజరై వారి చేతుల మీదుగా క్వీన్స్ క్లబ్ ప్రెసిడెంట్గా నార్ల అర్చన సెక్రటరీగా శివనాథుని స్వప్న ట్రెజరర్గా చీకోటి త్రివేణి ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే వాసవి మెన్స్ గ్రేటర్ క్లబ్ హుజురాబాద్ లో ప్రెసిడెంట్గా అఖినపల్లి శ్రావణ్ సెక్రటరీ చిదురాల నాగరాజు ట్రెజరర్ దేవునూరి సాయితేజ ని ఎన్నుకోవడం జరిగింది ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ గందె రాధిక పాల్గొన్నారు. పట్టణ ఆర్య వైశ్య అధ్యక్షులు హరిశంకర్ సుద్దాల పాల్గొన్నారు ఇందులో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేశారు అలాగే పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది ఆర్యవైశ్యులు సమాజ సేవ కోసం ముందుండి తమ సేవలు అందివ్వడంలో ముందు ఉంటారని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

## రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ

### కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జనవరి 22(నినాదం న్యూస్):** కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పదిమంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

### గ్రామసభలతో కాలయాపన వద్దు

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### ఎంపీఓకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**ఇల్లంతకుంట,జనవరి 22, (నినాదం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన దొంగ హామీలన్నీ గ్రామసభల పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్ని పథకాలు వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట ఎంపిఓ రాజేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు.. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ కోఆర్డినేటర్ జవాజి కుమారస్వామి – జెకె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రజలను నయా వంచనకు గురిచేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో మహిళలకు నెలకు 2500,వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు... 6000 రూపాయలు.. ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచినా కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.. రైతు భరోసా కింద 15000 అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక 3000 కోత పెట్టి 12,000 ఇస్తామని చెప్పి కాలయాపన చేయడం రైతులను మోసం చేయడం అని,రైతు రుణమాఫీ పూర్తి అయిందని చెప్పి ఊదరగొడుతూ... లక్షలాదిమంది రైతులకు వడ్డీతో కలిపి 2 లక్షల పైన ఉన్న రుణాలు ఇప్పటికీ మాఫీ కాక రైతన్నలు హరిగోశ పడుతున్న రుణమాఫీ చేసిన పాపన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని గుర్తు చేశారు..తక్షణమే ఎన్నికల హామీల లో ఇచ్చినటువంటి ప్రతి ఒక్క పథకాలను అమలు చేయాలని లేదంటే రైతులు ప్రజలు అందరు కలిసి రోడ్ల పైన ఎక్కడికక్కడ ధర్నా రాస్తారోకాలు చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తు చూపుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి. కుమారస్వామి జెకెతో పాటు, మాజీ ఎంపిటిసి చిన్నరాయుడు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్తఫా, జవాజి చిరంజీవి,ప్రమోద్, పికేఆర్ సేవా సమితి అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తా


### ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్)



**కరీంనగర్, జనవరి 22(నినాదం న్యూస్)** కరీంనగర్ టౌన్లో వున్న పలు పాఠశాలలు, కళాశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ,ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయడంలో కృషి చేశానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని, ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య ఒక కనెక్టింగ్ లింక్ గా వుంటానని తెలియజేయడం జరిగింది. శాసన మండలి లో నిరుద్యోగుల గొంతుక నవుతానని.. మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడి గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల యాజమాన్యం ,స్టాఫ్ ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## టిపిటిఎల్ అధ్యక్ష బరిలో రెహమాన్

### ప్రవేట్ టీచర్స్,లెక్చరర్స్ సమస్యల కోసం పోరాడుతా - నామినేషన్ వేసిన ప్రైవేట్ లెక్చరర్



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (టీపిటీఎల్ఏ) జమ్మికుంట మండల అధ్యక్షులుగా స్రవంతి జూనియర్ కళాశాలలో లెక్చరర్గా పనిచేస్తున్న మహమ్మద్ రహమాన్ బుధవారం ఎలక్షన్ కమిటిగా వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లూరి సంపత్ రావు గారికి తమ అనుచరులతో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ప్రెసిడెంట్ గా పోటీకి నిలుస్తున్న రహమాన్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యా యులు, లెక్చరర్స్ తమ సమస్యల కోసం పోరాడుతానని, అందరికీ హెల్త్ కార్డులు, పిఎఫ్ లు కట్టించడం కోసం యాజమాన్యాలతో పోరాటం చేస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేస్తున్న వారికి సెలవు దినాలు వర్తించేలా కృషి చేస్తానని విద్యావంతులైన ఉపాధ్యాయులు మా విన్నపాన్ని మన్నించి ఈనెల 26న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు చుక్క భాస్కర్, కొండ విజయ్, అంజిబాబు, శ్రీనివాస్, కిషన్,రాజేందర్, తబస్సుమ్, స్వప్న, మమత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సన్నాహక సదస్సు విజయవంతం చేయాలి

**మల్యాల జనవరి 22( నినాదం న్యూస్):** మహాజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పులు మాదిగల మండే గుండెచప్పుడు మహా ప్రదర్శన నిర్వహించబోతున్న సందర్భంగా సభ విజయవంతం చేయడంలో భాగంగా 23 గురువారం మల్యాల మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు వెయ్యి గొంతులు లక్ష డప్పుల కళాకారుల సన్నాక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రామంచ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు నలవాల సంజీవ్, కళామండలి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ తెలిపారు .మాదిగ ,మాదిగ ఉప కులాలు, ప్రజాస్వామ్యవాదులు బీసీలు, పాల్గొనాలని అలాగే ప్రతి గ్రామం నుండి 50 డప్పు లకు తగ్గకుండా డప్పులతో పాల్గొని వారికి స్వాగతం పలికి సన్నాహక సభను విజయవంతం చేయాలని వారు కోరారు.


## వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి..

### వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!

పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.



**మొటిమల సమస్యకు..**




ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.

**గాయాలు, పుండ్లకు..**



వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి.

**శిరోజాల ఆరోగ్యానికి..**




శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.

**దంతాలు, చిగుళ్లకు..**



వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## పెదవులు పగులుతున్నాయా..



### అయితే ఈ చిట్కాలను పాటించండి..!

సాధారణంగా చాలా మందికి చలికాలంలో పెదవులు పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. పెదవులు పగిలి అంద విహీనంగా కనిపిస్తుంటాయి. దీంతో నలుగురిలోనూ తిరగలేకపోతుంటారు. పెదవులు పగలడం అన్నది సహజంగానే జరిగే ప్రక్రియ అయినప్పటికీ కొందరికి ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పెదవులు మంటగా అనిపిస్తాయి. కొందరికి రక్తం కూడా వస్తుంటుంది. అయితే ఇందుకు ఖరీదైన చికిత్స తీసుకోవాల్సిన పనిలేదు. ఎలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పలు సహజసిద్ధమైన పదార్థాలను వాడితే చాలు, పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా మారుతాయి. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొబ్బరినూనె..**



పగిలిన పెదవులను అందంగా మార్చేందుకు కొబ్బరినూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరినూనెను రాత్రి పూట పెదవులకు రాయాలి. మరుసటి రోజు ఉదయం గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. కొబ్బరినూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. ఈ నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పగిలిన పెదవులకు మరమ్మత్తులు చేస్తాయి. దీంతో పొడిబారడం కూడా తగ్గుతుంది. పెదవులు అందంగా మారి కాంతివంతంగా ఉంటాయి. అలాగే పగిలిన పెదవుల సమస్య నుంచి బయట పడేందుకు తేనె కూడా అద్భుతంగా పనిచేస్తుంది. తేనెలో సహజసిద్ధమైన హీలింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెదవులకు తేమ లభిస్తుంది. చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది. తేనెనుపెదవులకు రాసి కొన్ని నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తుంటే పగిలిన పెదవులు మళ్లీ సాధారణ స్థితికి వస్తాయి. పెదవులుగా తేమగా ఉండి అందంగా కనిపిస్తాయి.

**కలబంద గుజ్జు..**

కలబంద గుజ్జును కూడా పగిలిన పెదవలుపై రాస్తుండవచ్చు. దీంతో పెదవులకు కావల్సిన తేమ లభిస్తుంది. కలబంద గుజ్జు పెదవులకు తేమను, చల్లదనాన్ని అందిస్తుంది. కలబందలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు పగిలిన పెదవులను తిరిగి సాధారణ స్థితికి తీసుకువస్తాయి. రోజూ పెదవులకు కలబంద గుజ్జును రాస్తుంటే ఫలితం ఉంటుంది. అలాగే పెదవులకు నెయ్యిని కూడా రాయవచ్చు. ఇది చర్మానికి తేమను, కాంతిని అందిస్తుంది. కొద్దిగా నెయ్యి తీసుకుని పెదవులకు రాసి కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుండాలి. దీంతో పగిలిన పెదవులు తిరిగి పూర్వ స్థితికి వస్తాయి. పెదవులను సంరక్షించడంలో నెయ్యి అద్భుతంగా పని చేస్తుంది. ఇది చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది.



**కీరదోస..**

మీ పెదవులు పగిలిపోయి బాగా ఇబ్బంది పెడుతుంటే కీరదోసను కూడా ఉపయోగించవచ్చు. కీరదోస ముక్కలను పెదవులను సున్నితంగా మసాజ్ చేస్తుండాలి. కనీసం 5 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఇలా రోజుకు కనీసం 3 సార్లు చేస్తుండాలి. దీంతో పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులకు తేమ లభిస్తుంది. అవి మృదువుగా కాంతివంతంగా మారుతాయి. కీరదోసలో నీటి శాతం ఎక్కువ కనుక పెదవులకు తేమ లభించి అందంగా మారుతాయి. అలాగే గులాబీ పువ్వులను పేస్ట్‌లా చేసి దాన్ని పెదవులకు రాస్తుండాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది.



పెదవులు అందంగా పింక్ రంగులోకి మారుతాయి.కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే పెదవులు పగలడాన్ని తగ్గించుకోవచ్చు. పెదవులు అందంగా కూడా కనిపిస్తాయి.

## ట్రంప్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నీతా..


### కట్టూ బొట్టుతో ఆకట్టుకున్న మిసెస్ అంబానీ



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రెస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటుంది. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ఎక్కువశాతం నీతా భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తనకు ఎంతో ఇష్టమైన చీర కట్టునే ఎంచుకుంటారు.
తాజాగా మొన్న జరిగిన అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కూడా నీతా భారతీయ సంప్రదాయమైన చీరకట్టునే ఎంచుకుని మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. ట్రంప్ ఇనాగరేషన్‌కు ముందు జరిగిన ప్రైవేట్ రిసెప్షన్‌లో కాంచీపురం సిల్క్ శారీ ధరించి ఆకట్టుకున్నారు. పింక్, గ్రీన్ బోర్డర్‌తో కూడిన నలుపు రంగు పట్టుచీరలో మెరిసిపోయారు. ఈ చీరను తమిళనాడులోని దేవాలయాల శిల్ప కళను ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. ఈ శారీకి ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్ర డిజైన్ చేసిన మోడ్రన్ బ్లౌజ్‌ను ధరించారు. ఇక చీరతోపాటు ఆమె ధరించిన పచ్చల హారం మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ నగలకు సుమారు 200 ఏళ్ల నాటి చరిత్ర ఉందట. ప్యారెట్ షేప్‌లో ఉన్న పెండెంట్‌ను ఈ హారానికి జత చేశారు.

## కాసులు కురిపించిన జువెలరీ గ్రాండ్ ఎంట్రీ.. 90 శాతం ప్రీమియంతో లిస్టింగ్..!

**ప్రముక జువెలరీ సంస్థ కాబ్రా జువెలర్స్ షేర్లు ఇవాళ స్టాక్ మార్కెట్లలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ఏకంగా 90 శాతం ప్రీమియంతో ట్రేడింగ్ మొదలు పెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లకు భారీ లాభాలు లభించినట్లయింది. ఆ వివరాలు తెలుసుకుందాం.**



దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఈ కొత్త ఏడాది సైతం పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగుతోంది. జనవరి 22వ తేదీన అహ్మదాబాద్‌కి చెందిన ప్రముఖ ఆభరణాల రిటైలర్ సంస్థ కాబ్రా జువెల్స్ షేర్లు స్టాక్ మార్కెట్లలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాయి. ఇన్వెస్టర్లపై కాసులు కురిపించాయి. జాతీయ స్టాక్ ఎక్స్చేంజీలో ఏకంగా 90 శాతం ప్రీమియంతో ఈ జువెలరీ కంపెనీ స్టాక్ లిస్టింగ్ అయింది. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణ అందుకున్న ఈ కంపెనీ స్టాక్ అరంగేట్రంలోనే అదరగొట్టింది. దాదాపు పెట్టుబడిని ఒకేరోజులో రెట్టింపు చేసింది. కాబ్రా జువెల్స్ పబ్లిక్ ఇష్యూ ప్రైస్ ధర రూ.128తో పోలిస్తే ఎన్‌ఎస్ఈలో రూ.243.20 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టాయి.
ఎస్ఎంఈ విభాగం నుంచి ఈ కాబ్రా జువెల్స్ కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఈ ఐపీఓ ధరల శ్రేణి రూ.121 నుంచి రూ.128గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.40 కోట్లు సమీకరించే లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఈ ఐపీఓలో భాగంగా మొత్తం 31.25 లక్షల తాజా షేర్లు జారీ చేశారు. లిస్టింగ్‌కి ముందే యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా రూ.10.87 కోట్లు సమీకరించింది. బంగారం, వజ్రాలు, వెండి నగలు తయారు చేసి రిటైల్ విక్రయాలు జరిపే ఈ సంస్థ ఐపీఓ ద్వారా వచ్చే నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగిస్తామని తెలిపింది. కాబ్రా జువెలరీ సంస్థ అహ్మదాబాద్ ప్రధాన కేంద్రంగా బంగారం, వజ్రాలు, వెండి ఆభరణాల వ్యాపారం చేస్తోంది. ఈ కంపెనీకి కేకే జువెల్స్ బ్రైడల్, కేకే జువెల్స్ డైమండ్, కేకే జువెల్స్ సిల్వర్, కేకే జువెల్స్ గోల్డ్, కేకే జువెల్స్ అటరాశి, కేకే జువెల్స్ సిల్వర్ స్టూడియో బ్రాండ్‌తో మొత్తం 6 షోరూములు ఉన్నాయి. అలాగే అహ్మదాబాద్ నగరంలో మూడు ఆఫీసులు, 1 ఎగ్జిబిషన్ షోరూమ్ కలిగి ఉంది. అన్ని షోరూములను రెంటుకు తీసుకుని నడిపిస్తున్నారు. నవంబర్, 2024 ముగిసే నాటికి కంపెనీ మొత్తం ఆదాయం రూ.125 కోట్లుగా పేర్కొంది. నెట్ ప్రాఫిట్ రూ.8.8 కోట్లుగా చూపించింది.




## ప్రభుత్వ గ్యాస్ కంపెనీ ఆఫర్..

### 1 షేరు కొంటే 1 షేరు ఫ్రీ.. రికార్డ్ తేదీ ప్రకటన!




**ప్రభుత్వ రంగానికి చెందిన దిగ్గజ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఒక షేరు కొనుగోలు చేసిన వారికి మరో షేరు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని ప్రకటించింది. ఈ క్రమంలో ఈ షేరు ఫోకస్‌లోకి వచ్చింది. మరి ఈ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం.**

మిడ్ క్యాప్ కేటగిరి, ప్రభుత్వ రంగానికి చెందిన గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ కంపెనీ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఇటీవల సమావేశమై తమ వాటాదారులకు బోనస్ షేర్లు జారీ చేసేందుకు ఆమోదం తెలుపినట్లు వెల్లడించింది. దీని అర్థం రికార్డు డేట్ నాటికి 1 షేర్ కొనుగోలు చేసిన వారికి అదనంగా మరొక షేరును బోనస్ రూపంలో ఇవ్వనున్నారు. 100షేర్లు కొంటే 100షేర్లు ఉచితంగా అందుతాయి. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని మంగళవారంప్రకటించిన క్రమంలో ఈస్టాక్ ఫోకస్‌లోకి వచ్చింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ షేర్ హోల్డర్లకు 1:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. రికార్డు తేదీ నాటికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరును తమ డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉన్నట్లయితే, అలాంటి వారికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉండే 1 ఈక్విటీ షేరుని ఉచితంగా బోనస్ రూపంలో అందిస్తారు. ఈ బోనస్ షేర్ల అందుకునేందుకు అర్హులైన వాటాదారులను నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని జనవరి 31, 2025గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది.
ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ షేరు ధర లాభాల్లో ట్రేడయి రూ. 395.80 వద్ద ముగిసింది. ఇవాళ లాభాల స్వీకరణతో నష్టాల్లోకి జారుకుంది. ఈ వార్త రాసే సమయానికి 3 శాతం నష్టంతో రూ.383 వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 570.35 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 306.10గా ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు ధర 7 శాతం నష్టాన్ని మిగిల్చింది. అయితే ఈ కంపెనీ మార్కెట్లలో లిస్టింగ్ అయినప్పటి నుంచి అంటే 2003 నుంచి చూస్తే మాత్రం 1500 శాతం పెరిగింది. అంటే అప్పుడు రూ.1 లక్ష పెట్టి ఉన్న వారికి ఇప్పుడు ఆ విలువ రూ.16 లక్షలకుపైగా అవుతుంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 26,860 కోట్లుగా ఉంది. బోనస్ షేర్లకు రికార్డ్ తేదీ నిర్ణయించిన క్రమంలో ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ ఇచ్చింది ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జియోజిత్. రూ. 438 కొత్త టార్గెట్ ప్రైజ్ ఇస్తున్నట్లు బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద కొనుగోలు చేస్తే 10 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని తెలిపింది.
ఈ కథనం కేవలం సమాచారం కోసమే. స్టాక్ మార్కెట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కాదు. ఇన్వెస్ట్ చేయాలనుకునే వారు పూర్తి వివరాలు తెలుసుకుని, నిపుణుల సలహాలతో ముందుకెళ్లడం మంచిది. లేదంటే నష్టపోయే ప్రమాదం ఉంటుంది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం | తెలంగాణ
23 . 1. 2025
www.ninadam.co.in

## గైనకాలజీస్టు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

**మంథని జనవరి 22 (నినాదం న్యూస్):** కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజీస్టు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య విధాన పరిషత్ లో గల మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టును కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఆసక్తి గల వైద్యులు దరఖాస్తులను బయోడేటాతో పాటు జిల్లా ఆసుపత్రిలో అందించాలని, మిగతా వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని డిసిహెచ్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 26 నుండి వాజపేయి శతజయంతి వేడుకలు



**మంథని జనవరి 22( జనవరి న్యూస్):**
మంథని విద్యార్థి యువతవ ఆధ్వర్యం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఈనెల 26 నుంచి ప్రారంభించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో కొండేల మారుతి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ. మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో నిర్వహించే మాజీ ప్రధాని అటల్ బిహారీ బాజ్ పాయ్ శత జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో ఈరోజు ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలతో రక్త దాన శిబిరాలు, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అటల్ బిహారీ వాజపేయి అభిమానులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత కొండపాక సత్య ప్రకాష్, రామగుడు మారతి పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### - సంధ్యారాణి ఎస్సై రామగుండం
### - నవోదయలో టెక్ నోవా సైన్స్ ప్రదర్శన

**గోదావరిఖని జనవరి 22 (నినాదం న్యూస్):**
రామగుండం నవోదయ హై స్కూల్లో టెక్నోవ 2025 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలకు హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ,రామగుండం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంధ్యారాణి మేడం , విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ,నోయల్ జోసెఫ్ ,ప్రవీణ్ కుమార్ హాజరై కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో నవోదయ పాఠశాల విద్యార్థులు దాదాపుగా 350 ప్రాజెక్టులకు పైగా ప్రదర్శించి తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు అందులో సైన్సు మ్యా థ్స్ మిగతా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులో ముఖ్యంగా ఎన్టిపిసి ప్రాజెక్టు , వాటర్ ఫౌంటెన్ , బ్లడ్ టెస్టింగ్ క్యాంప్ ,రాకెట్ లాంచింగ్ క్యాంప్ ,సోలార్ ప్లాంటోరియం,సోలార్ కూలర్ ఇలా అనేక ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ సతీష్ గారు మాట్లాడుతూ తమ బాల్యం గుర్తుకు వచ్చిందని. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. ఎస్సై సంధ్యారాణి గారు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థుల్లో ఆసక్తి నింపినట్లైతే భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు . విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ,చదువు ఒకటే వారికి పరిపూర్ణత ఇవ్వదని చదువుతోపాటుగా వారికి ఆసక్తి గల నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే వారి బయట సమాజంలో గొప్ప వ్యక్తులుగా ప్రముఖ వ్యక్తులుగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని, తమ తల్లిదండ్రులు విద్యార్థులను ఈ విషయంలో ప్రోత్సహించాలని సూచించారు. ఇంకా ఈ ప్రదర్శనలను సెయింట్ జోసెఫ్ , విశ్వ భారతి విద్యాసంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సందర్శించారు .ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులకు చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ బహుమతులు అందజేశారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌ను ఘనంగా సన్మానిం చారు. బుధవారం పట్టణంలోని వివేకానంద పాఠశాలకు విచ్చేసిన పెద్ద పల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ భూసారపు రవీందర్,పాఠశాల ప్రి న్సిపల్ మధుసూదన్ రెడ్డి, సాధన డిగ్రీ కాలేజ్ ప్రి న్సిపాల్ వేముల కిరణ్ గౌడ్‌లు పూల బోకే అందజేసి ఘనంగా సత్కరించారు.

## చింతలపల్లిలో దొంగల బీభత్సం

### రెండున్నర తులాల బంగారం 70 వేల నగదు చోరీ?



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింతలపల్లి గ్రామంలో మిట్ట మధ్యాహ్నం దొంగలు బీభత్సం సృష్టించి తలుపును గడ్డపారతో పగలగొట్టి ఇంటిలో ఉన్న నగదును చోరీ చేశారు. చింతలపల్లి గ్రామానికి చెందిన బోయిని రాజయ్య ఇంట్లో రెండున్నర తులాల బంగారంతో పాటు 70 వేల రూపాయల నగదును దొంగలు చోరీ చేసి ఎత్తికెళ్ళినట్లు బాధితులు తెలిపారు. గ్రామంలో గ్రామసభ ఉండగా అక్కడికి బోయిని రాజయ్య వెళ్ళగా ఇంటిలో ఉన్న రాజయ్య భార్య సముద్ర పొలం పనుల నిమిత్తం వేల్లగా చోరీ జరిగినట్లు పేర్కొన్నారు. పట్టపగలే చోరీ జరగడం పట్ల గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్

- పేదలందరికీ కాంగ్రెస్ సర్కార్లో న్యాయం జరుగుతుంది
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి, జనవరి22(నినాదం):** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామం, పెద్దపల్లి పట్టణంలోని 10, 22, 34 వార్డుల్లో బుధవారం సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక సభల్లో ముఖ్య అతిథిగా గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ గా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 80 శాతం మంది ప్రజలకు కల్పిస్తున్నామని అన్నారు. బీ.ఆర్.ఎస్ పది సంవత్సరాల పాలనలో ఎవరికి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రేషన్ కార్డులు రాక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్ళీ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి స్థలం ఉంటే రూ. 5 లక్షలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మంజూరు చేస్తామని అన్నారు. నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్స రాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు రూ. 6000 చొప్పున ఏడాదికి రూ. 12000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో, రైతు భరోసా లాంటి పథకాలను అమలు పరుస్తూ ఉంటే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వాళ్ల హయంలో ఎంత మంది ప్రజలకు లబ్ధి చేకూర్చారని, ఎంత మంది ప్రజలకు రేషన్ కార్డులు అందించారని విమర్శించారు. పలు రకాలుగా పెద్దపల్లిని దోచుకున్న కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విమర్శలు చేస్తుంటే నవ్వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి విండో ఛైర్మన్ నర్సింహ రెడ్డి, కౌన్సిలరులు నూగిల్ల మల్లయ్య, ఉప్పు స్వరూప రాజు, నూర్జహాన్, భూతగడ్డ సంపత్, అమరేష్, శ్రీమాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి - ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్



**పెద్దపల్లి, జనవరి22(నినాదం)** రోడ్డు భద్రత మనందరి బాధ్యతనీ పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ అన్నారు.బుదవారం మై భారత్ -నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని 25 మంది యువకులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు ప్రతి ఇంట్లో ఒక బైక్ లేదా స్కూటర్ ఉంటుందని, ఈ క్రమంలో మనం ద్విచక్ర వాహనంపై వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ప్రమాదాల్లో ఎక్కువ మంది యువకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, యువత ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని స్పీడు లిమిట్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. అలాగే మద్యము సేవించి వాహనాలు నడపరాదని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, కారులో ప్రయానిచినప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని అన్నారు. అలాగే ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే చాలావరకు ప్రమాదాలను యువత తగ్గించవ చ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న 25 మంది యువకులు ఒక్కొక్కరు 25 మందికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చినటువంటి ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ పై సరియైన అవగాహనతో వాహనాలు నడపాలని తద్వారా ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చనీ అన్నారు. బ్లూటూత్ పెట్టుకుని వెహికల్స్ నడపడం వల్ల సరైన ఏకాగ్రత ఉండక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవింగ్ లో బ్లూటూత్ లు వాడవద్దని అన్నారు. అలాగే ప్రయాణాలలో తీసుకొనవలసిన వివిధ జాగ్రత్తల గురించి ఉదాహరణలతో వివరించారు. ఈ శిక్షణలో పాల్గొన్న 25 మంది యువకుల చేత భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. అలాగే ఐటిఐ కాలేజ్ నుండి బస్టాండ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వరకు ర్యాలీ నిర్వహించి వాహనాలపై హెల్మెట్ లేకుండా వెళుతున్న ప్రయాణికులను ఆపి శిక్షణ పొందిన యువకులు అవగాహన కల్పించడం జరిగింది. పాల్గొన్న 25 మంది యువకులకు అతిథుల చేత ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి వెంకట్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### సంధ్యారాణి ఎస్సై రామగుండం - నవోదయలో టెక్ నోవా సైన్స్ ప్రదర్శన





**గోదావరిఖని జనవరి 22 (నినాదం న్యూస్):** రామగుండం నవోదయ హై స్కూల్లో టెక్నోవ 2025 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలకు హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన ముఖ్య అతిథు లుగా కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ,రామగుండం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంధ్యారాణి మేడం, విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ,నోయల్ జోసెఫ్ ,ప్రవీణ్ కుమార్ హాజరై కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్ర మంలో నవోదయ పాఠశాల విద్యార్థులు దాదాపుగా 350 ప్రాజెక్టులకు పైగా ప్రదర్శించి తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు అందులో సైన్సు మ్యా థ్స్ మిగతా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రదర్శనలు ప్రదర్శిం చారు. ఈ ప్రాజెక్టులో ముఖ్యంగా ఎన్టిపిసి ప్రాజెక్టు, వాటర్ ఫౌంటెన్, బ్లడ్ టెస్టింగ్ క్యాంప్, రాకెట్ లాంచింగ్ క్యాంప్, సోలార్ ప్లాంటోరియం, సోలార్ కూలర్ ఇలా అనేక ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ సతీష్ మాట్లాడుతూ తమ బాల్యం గుర్తుకు వచ్చిందని. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. ఎస్సై సంధ్యారాణి మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థుల్లో ఆసక్తి నింపినట్లైతే భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ,చదువు ఒకటే వారికి పరిపూర్ణత ఇవ్వదని చదువుతోపాటుగా వారికి ఆసక్తి గల నైపు ణ్యాలను పెంపొందించుకుంటేనే వారి బయట సమాజంలో గొప్ప వ్యక్తులుగా ప్రముఖ వ్యక్తులుగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని, తమ తల్లిదండ్రులు విద్యార్థులను ఈ విషయంలో ప్రోత్సహించాలని సూచించారు. ఇంకా ఈ ప్రదర్శనలను సెయింట్ జోసెఫ్ , విశ్వ భారతి విద్యాసంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సందర్శించారు. ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులకు చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ బహుమతులు అందజేశారు.



## రామగుండం నియోజకవర్గం 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో గ్రామ సభ



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 22, నినాదం న్యూస్:** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో మర్రిచెట్టు వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం డివిజన్ సభ ఏర్పాటు చేయగా మున్సిపల్ అధికారులు లబ్ధిదారుల వివరాలను తెలియ పరిచారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుడుతుంది లిస్టులో పేర్లు రాని వారు కూడా మళ్లీ ఈ నెల 24 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కాంగ్రెస్ సర్కార్ కనిపించింది అన్నారు.గత పది సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సర కాలంలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల జారీ ప్రక్రియ నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మార్కరాజు, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ ఇంచార్జ్ దేవనపల్లి చక్రపాణి, సాదుల శ్రీనివాస్, పూజారి రాకేష్, మేకల అజయ్, రేశవేని కేశవులు, బొల్లం రాజు, బాలసాని కుమార్, మైనార్టీ అప్సర్, ధోని, మల్లేష్, నరేష్, మరియు బల్దియా అధికారులు అంజయ్య,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం సద్వినియోగం చేసుకోవాలి



**మంథని జనవరి 22 (నినాదం న్యూస్):**
గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని గుర్తు చేశారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఆమె వివరించారు. విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికమైన ఆహారం అందుతున్నట్లు ఆమె తెలిపారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ తాసిల్దార్ గిరి, ఏడిఏ అంజని మిశ్రా, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికే రవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని సాంఘిక సంక్షేమ గురుకుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వాహన దారులు డ్రైవింగ్ చేసేటప్పుడు

## బాధ్యతగా వ్యవహరించాలి

### రామగుండం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే సంతోష్ రెడ్డి

**గోదావరిఖని జనవరి 22 (నినాదం న్యూస్):**
రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో బుధవారం రోజున రామగుండం యూనిట్ కార్యాలయంలో వివిధ పనుల కోసం వచ్చే అప్లికేషన్ దారులకు ట్రాన్స్‌పోర్టు అధికారులు అవగాహన కల్పించారు. రామగుండం ఎంవీఐ కే సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతూ వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని వాహనాలను అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నళ్లను తప్పక పాటించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని, బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం త్రాగి వాహనాలను డ్రైవింగ్ చేయరాదని, విధిగా కారు నడుపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడడంలో డ్రైవర్లే కీలకమని వారు బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చనీ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి ఏఎంవీఎంఐలు ఆఫీస్ సిబ్బంది కానిస్టేబుల్ రఘుపతి హెూంగార్డు నసీరుద్దీన్ పాల్గొన్నారు.

### 48 డివిజన్లో రేషన్ కార్డులు,


## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక



**గోదావరిఖని జనవరి 22 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 48 డివిజన్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని బుధవారం 48 వ డివిజన్లో వార్డు సభ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సారధ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షుడు 48 వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మేడఓ, ఎమ్మార్వో కుమారస్వామి, సూపర్వైజర్ సంధ్య, వార్డ్ ఆఫీసర్ అజయ్, మున్సిపల్ సూపర్వైజర్ దయానంద్ గాంధీ, ఆర్పీలు సుమలత, 48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణం గౌడ్, లీలావతి, మహమ్మద్ యాకుబ్, శ్రీకాంత్, సతీష్, తాప్ సంపత్ రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్.ఎఫ్.సి.యల్ టౌన్షిప్‌లో

## రోడ్డు భద్రతా వారోత్సవాలు



**గోదావరిఖని జనవరి 22 (నినాదం న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్.ఎఫ్.సి.యల్ సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించటం జరిగింది. భద్రతా వారోత్సవాల సందర్భంగా టౌన్షిప్ లోని, శ్రీ చైతన్య సి.బి.యస్.ఇ. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్.ఎఫ్.సి.యల్ భద్రతా విభాగం ముఖ్య అధికారి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డుపై వెళ్ళేటపుడు నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డుపై వెళ్ళే ఇతర వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలుగకుండా రోడ్డు ప్రక్కలకు ఉన్న బోర్డులను గమనిస్తు ముందుకు వెళ్ళాలి అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్.ఎఫ్.సి.యల్ సంస్థ డిప్యూటీ మేనేజర్ విజయ్ గారు విద్యార్థులు పాఠశాలకి సైకిళ్ళపై వచ్చే సందర్భంలో రోడ్లపై ముచ్చటిస్తు సైకిళ్ళు నడపరాదని, తల్లిదండ్రులతో పాఠశాలకు వచ్చేటపుడు నియమిత వేగం పాటించాలని, వాహనాలు నడుపునపుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చూడాలని, 18 సంవత్సరాలు నిండి లైసెన్స్ పొందిన తర్వాతనే విద్యార్థులు వాహనాలని నడపాలని, ట్రాఫిక్ సిబ్బందికి ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవి, డీన్ రమేష్, ప్రైమరీ బాధ్యులు సౌజన్య, 'సి' బ్యాచ్ బాధ్యులు ప్రశాంతి, క్యాంపస్ ఇంచార్జ్ నరేంద్ర కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు ఆర్.ఎఫ్. సి. యల్ సంస్థ ప్రతిని ధులు గోపాల్ కుమార్, అవినాష్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



**అసాంఘిక అడ్డాగా పాత దవాఖాన**

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 22(నినాదం):** కొత్తగా ఏర్పడ్డ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత ఆస్పత్రి శిథిల గదులలో వ్యభిచారంతో పాటు గంజాయి సేవనం కూడా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. అనేక మంది ఉన్నత స్థాయిలో సమాజం గర్వపడేలా ఎంతో మందికి వైద్య సేవలు అందించిన ఘనత ఆ ఆసుపత్రి సొంతం. నారాయణపేటలో కొత్తగా ఏరియా ఆసుపత్రి ఏర్పడ్డ తర్వాత ఈ పాత దవాఖానను మూసివేశారు. కొన్ని సంవత్సరాలు బాలికల వసతి గృహంగా మార్చడం జరిగింది. ఇది కొన్ని సంవత్సరాల పాటు సజావుగా కొనసాగిన తర్వాత నారాయణపేట జిల్లా కేంద్రంలో గురుకుల పాఠశాలలు బాలికల వసతి గృహాలు ఇలా చాలా వెలిశాయి. మళ్లీ మొదటికే వచ్చిన ఈ ఆసుపత్రి మూతపడడం జరిగింది. శిధిలావస్థలో ఉంటూ ప్రతి రోజు చాలామంది అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

# పాలనా వలయం... పాడుపనుల నిలయం

**ఈ చరిత్రకు భంగం....**

ఒకపక్క ఆర్డిఓ ఆఫీస్, ఇంకొక పక్కకు జిల్లా కోర్ట్,మధ్యలో( ఎదురుగా) పోస్ట్ ఆఫీస్, కూత వేటు దూరంలో ఎస్పీ ఆఫీస్. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభమైన ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇది. ఆ తర్వాత డిఎంహెచ్వో కంట్రోల్ లో ఉండే సివిల్ హాస్పిటల్ ఉండేది. 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పీరియడ్‌లో వైద్య విధాన పరిషత్ గా మారింది. 2000 సంవత్సరంలో ఏరియా హాస్పిటల్‌గా అవతరించింది. 2023 నుంచి జిల్లా ఆసుపత్రిగా కొనసాగుతుంది. తొందరలోనే పేట మండలంలోని అప్పక్ పల్లి లో మెడికల్ కాలేజ్, జనరల్ ఆసుపత్రిగా మారనుంది. నారాయణపేట అనగానే కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల్లోని ఎంతోమంది అక్కడ పురుడు పోసుకున్న వాళ్లలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేధావులు, విద్యావంతులు, అధికారులు, వ్యాపారవేత్తలు అయ్యారు. అనేకమంది ఉన్నత స్థాయిలో సమాజం గర్వపడేలా ఎంతోమందికి వైద్య సేవలు అందించిన ఘనత ఆ ఆసుపత్రి సొంతం. ఆ తర్వాత కాలక్రమమైన నారాయణపేటలో కొత్తగా ఏర్పడ్డ ఏరియా ఆసుపత్రి తర్వాత ఈ పాత దవాఖానను మూసి వేశారు. ఇంతటి చరిత్ర కలిగిన ఈ ఆస్పత్రి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





సమీపంలోనే ఉన్న బాలికల హాస్టల్

## తారు లేస్తుంది సారూ





అధికారుల పర్యవేక్షణ లోపం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు అనతి కాలంలో చెడిపోతున్నాయి. సుల్తానాబాద్ మండలం సుద్దాల, రేగడి మద్దికుంట రోడ్డు పనులు చేపట్టి, నిర్మాణం పూర్తయిన కొద్ది రోజులకే పాడవుతు న్నాయి. నాసిరకం పనులతో అక్కడక్కడ తారు రోడ్డు ధ్వంసమైంది. 2021లో సుల్తానాబాద్ నుండి రేగడి మద్దికుంట (సుద్దాల) వరకు 5.23 కిలోమీటర్ల రోడ్డుకు 3.21 కోట్లతో రహదారి నిర్మాణం ప్రారంభించి 2024లో పూర్తి చేశారు. సుద్దాల ప్రజలకు దూరం భారం తగ్గిందని సంతోషిస్తున్న తరుణంలో తారు రోడ్డు ధ్వంసమైంది. సుద్దాలకు వెళ్లే రోడ్డు రైల్వే బ్రిడ్జి మూలమలుపు రోడ్డు అధ్వానంగా తయారైంది. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పం దించి రోడ్డు మరమ్మ త్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

మంద శ్రీనివాస్ గౌడ్, నినాదం రిపోర్టర్ సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా...

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు

- జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు 3వ తడి సాగునీటి విడుదల
- సాగు నీటిపై సమావేశం - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జనవరి22 (నినాదం):** జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్సారెస్పీ డీ 83, డీ 86 కాలువల సాగునీటి విడుదలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.పెద్దపల్లి జిల్లాలో డీ-83, డీ-86 కాలువల వివరాలను అధికా రులు మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు పరిధిలో డీ-83, డీ- 86 కాలువల ద్వారా సాగు నీరు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి పంటకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, వారం విడిచి వారం ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇప్పటి వరకు రెండు తడుల నీటిని అధికారులు విడుదల చేయడం జరిగిందని, జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల ఉన్నందున, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు వెళ్లే విధంగా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సాగు నీటి విడుదల అంశంలో ఎక్కడ ఎటువంటి లోపం రాకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ సాగునీరు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ మంథని బల్ రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక నినాదం



**మహేశ్వరం, జనవరి 22 (నినాదం):** ప్రజా గొంతుక నినాదం దిన పత్రిక అని మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్ అన్నారు. కల్వకుర్తి నియోజ కవర్గం కడ్తాల్ మండల కార్యాల యంలో పలువురు నాయ కులు అధికారులతో కలిసి వారు బుధవారం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు. మాట్లా డుతూ.. రాజకీయాలకు, పార్టీలకు అతీ తంగా ప్రజా సమస్యలను వెలికి తీయాల్సిన బాధ్య త పత్రికలపై ఉంద న్నారు. పది మందికి ఉపయో గపడే కథనాలను ప్రచురించే పత్రికలను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారన్నారు. నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని రూపొం దించిన నినా దం 2025 క్యాలెండర్ ను ఈ నూతన సంవత్స రంలో నినాదం న్యూస్ పత్రికకు మంచి ఆదరణల భించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికలకు ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. నిర్భయంగా నిజాల ను వెలుగులోకి తీసుకురావడంలో నినాదం పాత్ర ప్రత్యేక మైనదని కొనియా డారు. అధికారులకు పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుందన్నారు. అంతేకాదు ప్రజా సమస్యలను తీర్చేందుకు నినాదం దిన పత్రిక ఎంతో కృషి చేస్తుందన్నారు. ఏ పార్టీకీ కొమ్ముకా యకుండా, ప్రజల కష్టాలను, కార్మికుల సమస్యలను పరి ష్కారం నినాదంకే దమ్మున్న పేపర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, తెలంగాణ రాష్ట్ర భారత్ బంజారా సేవ సమితి మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, అభిమానులు, పెద్దలు పాల్గొన్నారు.

## నిర్భయంగా నిజాలను బయటకు తీయడం నినాదం నైజం

### జంట సర్కిల్ ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను నిర్భయంగా నిజాలను బయట పెట్టడం, ప్రత్యేక కథనాలు ప్రచురించడం నినాదం దినపత్రిక నైజం అని కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ లు తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జంట సర్కిల్ ఉప కమిషనర్ల సమక్షంలో నినాదం దినపత్రిక కాలమానిని 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంట సర్కిల్‌ల ఉప కమిషనర్లు మాట్లాడుతూ ప్రతి అంశమును కూలంకషంగా తెలుసుకొని కక్షపూరితంగా కాకుండా వాస్తవాలను మాత్రమే ప్రచురించడం నినాదం దిలపత్రిక యాజమాన్య ప్రత్యేకతగా అభివర్ణించారు. పెద్ద పత్రికలతో సమానంగా ప్రతి వార్తను అందులో ఉన్న అవాస్తవాలను వాస్తవాలను మాత్రమే నినాదం ప్రచురిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో పత్రిక సిబ్బంది, విలేకరులు అప్రమత్తంగా ఉంటూ అన్ని విషయాలను అవగాహన చేసుకుని పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా వార్తలు ప్రచురించి పాఠకులను ఆకట్టుకోవడం నినాదం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏవో లక్ష్మణరావు, ఏఈ అశోక్ పాల్గొన్నారు.

నినాదం సినిమా


## వీల్‌ఛైర్‌పై రష్మిక

### త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు



నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌ఛైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌ఛైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ




కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమా నులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబో తున్నట్టు తెలియజే స్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.

## ఆటోడ్రైవర్‌ను కలిసిన సైఫ్



ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాకు కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ రక్తంతో తడిసిపోయాడని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

## ఓటీటీ వల్లనే సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందు లో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థి తులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.

## పోక్సో కేసులో నటుడు పరారీ

పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచం ద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్ లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## విజయ్‌ని కలవగానే ఫిదా అయ్యా...

### - ఆయనను చూస్తూ ఉండిపోయా:మమిత

ఈ ముద్దుగుమ్మ 2017లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. 'సర్వోపరి పాలక్కారన్' ఆమె మొదటి సినిమా. ఆ తర్వాత చాలా సినిమాల్లో మమితా నటించింది. కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు కూడా చేసింది. ఇక ప్రేమలు సినిమా ఈ చిన్నదాని క్రేజ్ ను పెంచేసింది. ఆ హీరోని కలవగానే ఫిదా అయ్యా.. ఆయనను చూస్తూ ఉండిపోయానంటున్న మమిత మమితా బైజు.. ఈ ముద్దుగుమ్మ ఎంతో మంది కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్.. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొన్నామధ్య వచ్చిన మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ ప్రేమలు ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది మమితా బైజు. ఈ ముద్దుగుమ్మ 2017లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. 'సర్వోపరి పాలక్కారన్' ఆమె మొదటి సినిమా. ఆ తర్వాత చాలా సినిమాల్లో మమితా నటించింది. కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు కూడా చేసింది. ఇక ప్రేమలు సినిమా ఈ చిన్నదాని క్రేజ్ ను పెంచేసింది. ప్రేమలు సినిమాలో మమిత బైజు క్యూట్ క్యూట్ నటనకు ఆడయన్స్‌తో పాటు.. సెలబ్రిటీలు కూడా పడిపో యారు. మరీ ముఖ్యంగా రాజమౌళి సైతం ఫిదా అయ్యారు. అయితే ప్రేమలు సినిమా తర్వాత తెలుగులోనూ బిజీ అవుతుందని అంతా అనుకున్నారు కానీ అలా జరగలేదు. ప్రస్తుతం దళపతి విజయ్ తదుపరి చిత్రంలో మమితా బైజు నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది ఈ సినిమాలో పూజాహెగ్డే హీరోయిన్ గా చేస్తుంది. అలాగే మమిత ఈ సినిమాలో విజయ్ చెల్లిగా కనిపిస్తుందని అంటున్నారు. తాజాగా విజయ్ గురించి ఆమె ఇంట్రెస్టింగ్ కామెట్స్ చేసింది. విజయ్ సినిమాలో నటించడం తన కల అని చెప్పుకొచ్చింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741